# నూతన జిల్లా వైద్యాధికారి బాధ్యతల స్వీకరణ



సూర్య ప్రతినిధి ఖమ్మం : ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (డిఎంహెచ్ఓ)గా డాక్టర్ బి కళావతి భాయి శనివారం ఖమ్మంలోని కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. డాక్టర్ వి సుబ్బారావు నుండి ఛార్జ్ తీసు కొన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ బి సైదులు డాక్టర్ చందు నాయక్ డాక్టర్ వెంకట రమణ డాక్టర్ మోత్యా పరిపాలనధికారి , సాంబశివరెడ్డి డెమో , నవీన్ దుర్గ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.


నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...
ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం
ఆదివారం 3, నవంబర్ 2024 8 పేజీలు


## ఆటో వాలా జీవితాలను ఛిద్రం చేస్తున్న..

# గ్యాస్ ఫి[కి]ల్లింగ్

వివరాలు 2 లో..





- గ్యాస్ సరఫరా అందుబాటులో లేక ఆటో (వి)వాలా
- చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్యలే శరణ్యం అంటున్నా ఆటో కార్మికులు
- వీరి దుస్థితికి కారుకులెవరు...?

కొత్తగూడెం సూర్య (మేజర్ న్యూస్) - ఎన్ని ప్రభుత్వాలు మారిన మా తలరాతలు మార్చే నాధుడే కనపడటం లేదు.. కుటుంబ భారాన్ని మోసేందుకు అష్ట కష్టాలకోర్చి నడుపుతున్న బతుకు బండి నేటి పాలకుల నిర్లక్ష్యంతో నడవడమే కష్టం అవుతుంది. బతుకుతున్నావా నడిపించేందుకు వడ్డీలకు తెచ్చుకున్న డబ్బులు తడిసి మోపిడంత అయ్యాయి. అప్పులోడు ఇచ్చిన డబ్బులు కట్టాలని తరచూ ఇబ్బంది పెడుతున్నాడని.. ఇప్పుడున్న పరిస్థితుల్లో చేసిన అప్పులు తీర్చలేని దుస్థితిలో ఇక ఆత్మహత్యలే శరణ్యం అంటూ.. కన్నీరు మున్నీరు అవుతున్న గ్యాస్ నింపుకొని ఆటోలు నడుపుతున్న వారిపై సూర్య న్యూస్ అందిస్తున్న ప్రత్యేక కథనం. ....



## భూ వివాదంలో

# భార్య భర్తలపై కత్తులతో దాడి





- భార్యాభర్తల పరిస్థితి విషమం ఖమ్మం ఆసుపత్రికి తరలింపు
- పథకం ప్రకారమే కారం, వేట గొడ్డల్లతో దాడి...?
- పోలీసులకు ఫిర్యాదు చేసిన బానోత్ బాల్య కుమారుడు హనుమంతరావు

చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)- పోడు భూమిలో కూలోళ్లతో కలిసి పత్తి తీస్తుండగా అదే గ్రామానికి చెందిన ప్రత్యర్థులు కారం, వేట గొడ్డలి , కోత కత్తులతో, వచ్చి భార్య భర్తల పై విచక్షణారహితంగా దాడి చేసి గాయపరిచిన ఘటన మండల పరిధిలో కలకలం రేపింది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. చంద్రుగొండ మండలం రావికంపాడు గ్రామపంచాయతీ దుబ్బతండ గ్రామానికి చెందిన బానోత్ బాల్య, అతని భార్య లక్ష్మి, తనకున్న ఎకరం పోడు భూమిలో కూలోళ్లతో కలిసి పత్తి తీస్తుండగా అదే గ్రామానికి చెందిన నలుగురు ఈ భూమి తమదేనంటూ వారిద్దరిపై కారం చల్లి, వేట గొడ్డలి, కోత కత్తితో విచక్షణారహితంగా దాడి చేశారు. 2వ పేజీలో...





# పారిశుద్ధ్యంపై యుద్ధానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

- పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత
- పరిసరాల పరిశుభ్రతకై దృఢ సంకల్పంతోనే 'మన ఊరు - మన బాధ్యత'
- బోనకల్ లో మన ఊరు - మన బాధ్యత కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన యువ నేత, ఎన్నారై బీపీ నాయక్

బోనకల్ సూర్య (మేజర్ న్యూస్): మన ఊరు శుభ్రత మనందరి బాధ్యత అనే నినాదాన్ని ఇంటింటికి తీసుకువెళ్లాలని యువనేత, ఎన్నారై బీపీ నాయక్ పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన బోనకల్ గ్రామంలో పరిసరాల పరిశు భ్రత కోసం దృఢమైన సంకల్పంతో మన ఊరు మన బాధ్యత కార్యక్రమానికి ఆయన శనివారం స్థానిక గిరిజన కాలనీలోని సేవాలాల్ జెండా సెంటర్ నుండి శ్రీకారం చుట్టారు. సేవాలాల్ జండా సెంటర్ నుండి ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడి సెంటర్లు, బోనకల్ లోని బస్టాండ్ సెంటర్ వరకు గ్రామపంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందితో కలిసి వీధుల్లో పేరుకుపోయిన చెత్తను, ముళ్ళ కంప లను తొలగించి రోడ్లపై పడి ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించి రోడ్లను ఊడ్చి చెత్తను పంచాయతీ ట్రాక్టర్ లో వేసి డంపింగ్ యార్డ్ కు తరలించారు. ఈ సందర్భంగా యువనేత బిపి నాయక్ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత కోసం భాగస్వాములు కావాలన్నారు. 2వ పేజీలో...

## మహా రాష్ట్రకు శివాజీ.. తెలంగాణకు పాపన్న గౌడ్...

- ఎమ్మెల్యే రాగమయి దయానంద్
- సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ
- హాజరైన ఎమ్మెల్యే రాగమయి, సినీ నటుడు సుమన్



8లో

# ఆటో వాలా జీవితాలను ఛిద్రం చేస్తున్న. గ్యాస్ ఫి (కి)ల్లింగ్

**మొదటి పేజీ తరువాయి**

కుటుంబ భారాన్ని మూసేందుకు లక్షలు పెట్టి కొనుక్కున్న ఆటోలను సక్రమంగా నడుపుకోలేని పరిస్థితిలో ఉన్నామని అందుకు కారణం వారి వారి ఆటోలలో నింపుకొ వలసిన గ్యాస్ ఫిల్లింగ్ అందుబాటులో లేక సమయానుకూలంగా ఆటోలను నడుపుకునే పరిస్థితి లేదని బోరున విలపిస్తున్నారు. ఆయా పెట్రోల్ బంకులు ద్వారా గ్యాస్ ను సరిపడా అందించాల్సిన యజమాన్యాలు పూర్తిస్థాయిలో గ్యాస్ సరఫరాను అందించకపోవడమే ఈ దుస్థితికి కారణమని ఆరోపిస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో కొత్తగూడెం, ఇల్లందు ,పాల్వంచ ,భద్రాచలం, ప్రాంతాలలో గ్యాస్ ఫిల్లింగ్ పెట్రోల్ బంకులను ఏర్పాటు చేశారు. అయితే ఏర్పాటు చేసిన మాట వాస్తవమే కానీ ఆయా బంకుల్లో పూర్తిస్థాయి గ్యాస్ నిల్వలు లేకుండా చేయడంతో.. ఆటోలలో గ్యాస్ ఫిల్లింగ్ లేక బతుకు బండిని పక్కన పడేసి బ్రతకాల్సిన పరిస్థితి ఎదుర్కొంటున్నామని ఆరోపిస్తున్నారు. వారి వారి ఆటోలో గ్యాస్ నింపుకునేందుకు వచ్చి ఆటో డ్రైవర్లు గంటల తరబడి బంకుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఎదురవుతుందని అంటున్నారు. తెల్లవారు జామునే నాలుగు గంటలకు పెట్రోల్ బంకు వద్దకు వచ్చినప్పటికీ ఆయా ఆటోలలో గ్యాస్ నింపడం సాయంత్రం వరకు పడుతుందని ఇలా అయితే గంటల తరబడి నిరీక్షించి ఎలా బతకాలని ఆరోపిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వాలు మారినప్పటికీ కొంత మార్పు కోసం కాంగ్రెస్ పాలనను అధికారంలోకి తీసుకొచ్చుకున్నామని అదే తాము చేసిన మొట్టమొదటి పొరపాటు అని ఆటో డ్రైవర్లు ఎద్దేవా చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలలో ఒక పథకం మాత్రం తమ పొట్టలను కొట్టిందని ఆటో డ్రైవర్ల జీవితాలను నిండా ముంచిందని పెద్ద ఎత్తున ఆరోపిస్తున్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన మహిళలకు ఫ్రీ బస్సు( ఉచిత బస్సు ప్రయాణం) తమ జీవితాలను అంధకారంలోకి నెట్టాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే సాక్షాత్తు జిల్లా ఉన్నతాధికారులు వాయు కాలుష్యం ద్వారా పర్యావరణానికి విఘాతం కలిగిస్తున్నారని అందుకు వాహనాల ద్వారా వచ్చే వాయు కాలుష్యమే కారణమని చెప్పడంతో ప్రజల ప్రాణాలను దృష్టిలో పెట్టుకుని పొగను చిమ్మే వాహనాలను పక్కనపెట్టి పొగరాని గ్యాస్ సౌకర్యం అయిన వాహనాలను లక్షల పెట్టి కొనుగోలు చేశామని వాపోతున్నారు.

### పెద్ద మనసుతో పెట్రోల్ బంకు యాజమాన్యాలు ఆలోచించాలి...

ఆటోలలో గ్యాస్ ఫిల్లింగ్ చేసేందుకు పెట్రోల్ బంకు వద్దకు వస్తే అనేక ఆంక్షలు విధిస్తూ తమ లాంటి బతుకు భారానికి బంకు యాజమాన్యాలు కూడా కొంత కారణమని చెప్పుకొస్తున్నారు. భద్రాద్రి జిల్లాలో నాలుగు ప్రాంతాల్లో మాత్రమే గ్యాస్ ఫిల్లింగ్ సౌకర్యం ఉన్న బంకులు మాత్రమే ఏర్పాటు చేశారని ఆ బంకుల యజమాన్యాలు ఇష్టాను రీతిలో అనేక ఇబ్బందులు పెడుతున్నారని వాపోతున్నారు. అలాంటి ఇబ్బందులకు ఎన్నో కారణాలు ఉన్నాయని చెప్పుకొస్తున్నారు.. తెల్లవారుజామున నుంచి గ్యాస్ కోసం పెట్రోల్ బంకు వద్దకు వస్తే ముందుగా ఆటోలకు నింపాల్సిన గ్యాస్ ఖరీదైన కార్లలో నింపుతున్నారని దీంతో గ్యాస్ నిలువలేక ఆటోలు నిలుపుకోవాల్సిన పరిస్థితి ఎదుర్కొంటున్నామన్నారు. తరచు సంపాదించిన ఆదాయాన్ని బట్టి ప్రతిరోజు సుమారుగా నాలుగున్నర కేజీల గ్యాస్ను నింపుకోవాల్సిన పరిస్థితి ఉందని అందుకు ప్రతిరోజు ఒక్కొక్క ఆటోకి రూ 400 లను ఖర్చు పెడుతున్నామని అయినప్పటికీ సరి గ్యాస్ అందించడంలో బంకు యాజమాన్యాలు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపిస్తున్నారు. తక్కువ మొత్తంలో గ్యాస్ ను ఆయా బంకులకు సరఫరా చేస్తూ గ్యాస్ నిల్వలు అయిపోయాయని చెప్పటం ఎంతవరకు సబమని ప్రశ్నిస్తున్నారు. కొన్ని సందర్భాలు ఆటో డ్రైవర్ల వద్దనున్న కొద్దిపాటి డబ్బులతో గ్యాస్ నింపుకునేందుకు వెళితే పూర్తిస్థాయిలో ట్యాంకు నింపుకుంటేనే తప్ప మిగతా వారికి గ్యాస్ సౌకర్యం ఉండదని నిక్కచ్చిగా చెబుతున్నారని వాపోతున్నారు. అసలే రాష్ట్రవంతట ఫ్రీ బస్సు ఉన్న సౌకర్యం ను బట్టి ఆటోలు నడుపుకుంటూ బ్రతకలేవని చాలీచాలని డబ్బులతో గ్యాస్ నింపుకునే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అంతేకాకుండా ఆటోలలో గ్యాస్ నింపుకునే సమయంలో 230 పైగా ప్రెషర్ తో నింపాలని కానీ బంకు యజమాన్యాలు మాత్రం 170 నుంచి 180 వరకు మాత్రమే ప్రెషర్తో గ్యాస్ నింపుతున్నారని దీని ద్వారా మైలేజ్ రాక గ్యాస్ దొరకక చాలామంది ఆటో డ్రైవర్లు వారి వారి వాహనాలను అమ్ముకొని దివాలా తీసారని ఆరోపిస్తున్నారు. కొంతమంది ఆటో డ్రైవర్లు కుటుంబ పోషణ నిమిత్తం ఆటో ఓనర్స్ దగ్గర నుంచి కిరాయికి ఆటోను తీసుకువచ్చి నడుపుకొని రోజుకి రూ 300లు చొప్పున యజమానికి కట్టాల్సిన పరిస్థితి ఉందని అలాంటప్పుడు గ్యాస్ సౌకర్యం లేకపోవడంతో యజమానికి తిరిగి కట్టాల్సిన రూ 300 లు లేక అటు కుటుంబ భారాన్ని మోయలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కన్నీరు మున్నీరవుతున్నారు. ఈ విషయంలో సదరు బ్యాంకు యజమానిని సూర్య మేజర్ న్యూస్ వివరణ కోరగా పాపం ఆటో డ్రైవర్లు మాత్రం మధ్యతరగతి కుటుంబానికి చెందిన వారే ఉన్నారని వారిని దృష్టిలో పెట్టుకొని ప్రతిరోజు 1500 కేజీల గ్యాస్ ను పంపించమని ఆర్డర్ పెట్టినట్టు తెలిపారు. అయితే గ్యాస్ ఫిల్లింగ్ పెట్రోల్ బంకులకు గ్యాస్ సరఫరా చేసే కోదాడలోని మెగా కృష్ణారెడ్డి సంస్థ పూర్తి స్థాయిలో గ్యాస్ పంపించడంలో విఫల మవుతుందని తెలిపారు. అంతేకాకుండా ఆటో వాలా కష్టాలను దృష్టిలో పెట్టుకొని ఆయా బంకుల వద్ద 24 గంటల సేవలు అందించేందుకు వర్కర్స్ ను కూడా ఏర్పాటు చేశామని తెలిపారు.

**మా జీవితాలు ఛిద్రమయే పరిస్థితి వెనక ప్రభుత్వమా...? అధికారులా...? ఇక ఆత్మహత్య లే శరణ్యం.. ఆయా ఆటో డ్రైవర్ల వారి మాటల్లోనే..**

### భారం మోయలేకనే ఆటోను అమ్మేసుకున్న.. డి మహేష్ ..లక్ష్మీదేవి పల్లి తండా



చదువుకున్న వారమై ఉండి నిరుద్యోగ భృతి వస్తుందని ఆశపడి నిరాశ మిగిల్చిన ప్రభుత్వానికైనా కనువిప్పు కలిగే అంతవరకు తమ సొంత కాళ్లపై బతకాలని ఆశపడి లక్షలాది రూపాయలను వెచ్చించి గ్యాస్ ఆటోను కొనుక్కున్నాను.. ఇప్పుడున్న పరిస్థితుల్లో సరిపడా డబ్బులు లేక తీసుకున్న అప్పులు తీరలేక.. తనకున్న ఆటోని అమ్మి ఓనర్ నుంచి డ్రైవర్ అయ్యా. ఈ దుస్థితికి కారకులు ఎవరో తెలియడం లేదు

### పెళ్ళాం పుస్తే లమ్ముకున్నా కష్టాలు తీరడం లేదు : తరాల లక్ష్మీనారాయణ ..హేమచంద్రపురం



చేసిన అప్పులు ఒకవైపు బాధిస్తున్న తన కుటుంబాన్ని పోషించుకునేందుకు భారమైన బ్రతుకుతున్న.. లక్షలు పెట్టి ఫైనాన్స్లో తీసుకున్న ఆటోను సరిపడా గ్యాస్ దొరకలేని పరిస్థితిలో అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

### మా బాధలు తీర్చే ఆటో యూనియన్లు ఉన్నప్పటికీ ఏం లాభం : బండారి కిరణ్ కుమార్ ..గొల్లగూడెం



ఆటో వాలకు నిత్యం అండగా ఉండి వారి సమస్యలు పట్టా పోరాట చేసే ప్రత్యేక ఆటో యూనియన్లు ఉన్నప్పటికీ ప్రస్తుత తరుణంలో మా పక్షాన పోరాడే పరిస్థితి కనపడటం లేదు. ఇకనైనా ఆటో యూనియన్ నాయకులు కళ్ళు తెరిస్తే మంచిది

### గ్యాస్ కోసం పడిగాపుల కష్టం ఎప్పుడు తీరే నో : ఎస్ శంకర్ ..కొత్తగూడెం



తెల్లవారుజామున ఉదయం 3 గంటలకే వచ్చినప్పటికీ మా వాహనాల్లో గ్యాస్ నింపుకునే సమయంలో నిత్యం పెద్ద యుద్ధమే చేయాల్సి వస్తుంది. అత్యవసర పరిస్థితిలో పెట్రోల్ పోసుకొని నడుపుతున్నాం. ఆ పెట్రోల్ కి కాస్త మైలేజ్ రాక బోలెడన్ని డబ్బులు ఖర్చు పెడుతున్నాం.. ఈ పడిగాపుల కష్టం తీర్చే నాధుడే కనబడటం లేదు.

# పారిశుద్ధ్యంపై యుద్ధానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**మొదటి పేజీ తరువాయి**



బోనకల్ గ్రామంలోని ప్రజలందరూ పరిసరాల పరిశుభ్రత కోసం పాటుపడాలని, ప్రతి ఒక్కరూ చెత్తను బహిరంగ ప్రదేశాల వేయకుండా విధిగా బుట్ట లను వినియోగించాలని, చెత్తను పంచాయతీ ట్రాక్టర్ లో మాత్రమే వేయాలని విజ్ఞప్తి చేశారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మనమంతా ఆరోగ్యంగా ఉంటామన్నారు. పరిశుభ్రమైన గ్రామంగా మార్చేందుకు కృషి చేద్దామన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోవడంలో ప్రజలందరూ ప్రముఖ పాత్ర వహించాలన్నారు. ప్రజలందరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే సీజనల్ వ్యాధులను దూరం చేయవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రజలందరూ ప్రతి శనివారం చేపట్టే మన ఊరు మన బాధ్యత కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొనాలన్నారు. మన ఊరు మన బాధ్యత ప్రారంభ కార్యక్రమంలో యువకులు, మహిళలు, గ్రామ పెద్దలందరూ పాల్గొనడం ఆనందదాయకమన్నారు. గ్రామంలో ఒక్కొక్కరు మరో ముగ్గురికి కార్యక్రమం పై అవగాహన కల్పించి ప్రతి శనివారం మన ఊరు మన బాధ్యత కార్యక్రమంలో పాలుపంచుకోవాలన్నారు. రానున్న రోజుల్లో గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం కోసం మరింత పకడ్బందీగా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ యూత్ సభ్యులు, మహిళలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# భూ వివాదంలో భార్య భర్తలపై కత్తులతో దాడి

**మొదటి పేజీ తరువాయి**





దీంతో భార్య భర్తలు ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. వారితో పాటు పత్తి తీయటానికి వచ్చిన కూలీలు ఈ ఘటనను చూసి ఒక్కసారిగా భయభ్రాంతులకు గురై కేకలు వేయడంతో పక్క పొలాల్లో ఉన్న రైతులు, కూలీలు, రావడంతో దాడి చేసిన వారు అక్కడి నుంచి పారిపోయారని తెలిపారు . వెంటనే భార్యాభర్తలను ఆటోలో స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందజేసి. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం ప్రభుత్వాసుపత్రికి తరలించగా బానోత్ బాల్య పరిస్థితి విషమంగా ఉండడంతో ఖమ్మం తరలించారు. ఇదే విషయంపై బాల్య కుమారుడు స్థానిక పోలీస్ స్టేషన్లో తన తల్లిదండ్రులపై దాడి చేసిన నలుగురిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# ఫ్యాక్టరీ మేనేజర్ కళ్యాణ్ ను సన్మానించిన మాజీ జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు



**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )** – గత ఏడు సంవత్సరాలుగా అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీ అభివృద్ధి కై కృషి చేస్తూ, నాలుగు సంవత్సరాలుగా ఫ్యాక్టరీ మేనేజర్ గా విధులు నిర్వహిస్తూ పామాయిల్ ఫ్యాక్టరీని అభివృద్ధి పథంలో నడుపుతున్న ఫ్యాక్టరీ మేనేజర్ కళ్యాణ్ ను శనివారం అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో జరిగిన రైతుల సమావేశంలో మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రైతులకు ఆయన అందిస్తున్న సేవలను మాజీ జెడ్పిటిసి పైడి గుర్తు చేసుకున్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తినా నేనున్నానంటూ రైతులకు చేయూతనిస్తూ రైతులు శ్రేయస్సుకోసం నిత్యం తపిస్తున్న మేనేజర్ కళ్యాణ్ సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పైడితోపాటు పొనుగంటి శ్రీనివాసరావు, సొసైటీ అధ్యక్షులు ఎల్లిన రాఘవరావు, వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, మాజీ ఎంపీపీ సోయం ప్రసాద్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# డిగ్రీ పీజీ ఫీజుల గడువు పెంపు



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ, పీజీ ల ప్రవేశ గడువు పెంపు రిజిస్ట్రేషన్ ట్యూషన్ ఫీజు చెల్లింపు చివరి తేదీని ఈనెల 15 వరకు పొడిగించినట్టు విశ్వవిద్యాలయ అధ్యయన కేంద్రం 137 ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ వై. చిన్నప్పయ్య, అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ బి నాగేశ్వరరావు తెలిపారు.విద్యార్థిని విద్యార్థులు 2022–2023, 2023–2024 విద్యా సంవత్సరంలో డిగ్రీలో చేరిన ద్వితీయ, తృతీయ సంవత్సర చదువుతున్న విద్యార్థులు కూడా ట్యూషన్ ఫీజు చెల్లించాలని, అంతకుముందు చేరిన విద్యార్థులు సకాలంలో ఫీజులు చెల్లించలేకపోయినా వారు ఈనెల 15వ తేదీ లోపు ట్యూషన్ ఫీజును ఆన్లైన్లో చెల్లించాలని తెలిపారు. పూర్తి సమాచారం కొరకు ఆన్లైన్ లో నమోదు తదిత ర అంశాలపై సందేహాలు ఉంటే అధ్యయన కేంద్రంలో సంప్రదించాలని తెలిపారు. పూర్తి vivaralaku సెల్ నెంబర్ 7382929737 కు కాల్ చేసి తెలుసుకోవచ్చునని అన్నారు.

# అత్యంత భక్తి శ్రద్ధలతో క్రైస్తవుల సమాధుల పండుగ



**ఇల్లందు ,సూర్య (మేజర్ న్యూస్)–** స్థానిక సిఎస్ఐ చర్చ్ ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ దగ్గర్లోని సమాధుల వనంలో శనివారం నాడు ఈ లోకం విడిచి పరలోకానికి వెళ్లిన వారి వారికుటుంబ సభ్యుల బంధువులు సమాధులను అలంకరించి కొవ్వొత్తులను వెలిగించి ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. సాయంత్రం పట్నంలోని కొత్త బస్టాండ్ ప్రాంతంలోని గల సమాధుల వద్ద సి ఎస్ ఐ చర్చ్ ఆధ్వర్యంలో క్రైస్తవు ల సమాధులను విద్యుత్ దీపాలతో, కొవ్వొత్తులతో అలంకరించి ప్రత్యేక ప్రార్థనలు, భక్తి గీతాలు ఆలపించారు. ఇల్లందు పట్నంలోనే పలువురు ప్రముఖులు హాజరై పరలోకానికి వెళ్లిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థనలు చేశారు. సమాధులను వివిధ రకాల పూలతో అలంకరించి, కొవ్వొత్తులను వెలిగించి తీర్చిదిద్దారు. కార్యక్రమంలో సిఎస్ఐ చర్చ్ పా స్టే ట్ చైర్మన్ రెవరెండ్ జాన్ బాబురావు, రెవరెండ్ వీరామని అమ్మ, ఆధ్వర్యంలో పండుగ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో సంఘ , సభ్యులు, కమిటీ సభ్యులు, యూత్ సభ్యులు, స్త్రీలు అనేకమంది పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎస్ చెక్కులు పంపిణీ చేసిన ఎంఎల్ఏ కోరం కనకయ్య





**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య శనివారం సీఎంఆర్ఎస్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో మండల కాంగ్రెస్ అధ్యక్షులు పులి సైదులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ డానియల్ ఆధ్వర్యంలో జరిగింది. కా ర్య క్ర మం లో శాసనసభ్యులు కోరం కనకయ్య ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులతో మాట్లాడి చెక్కుల పంపిణీ చేయాగా ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ జానీ. మాజీ మున్సిపల్ చైర్మన్ అనసూయ,మాజీ వైస్ చైర్మన్ పులిగండ్ల మాధవరావు, సీనియర్ నాయకులు సాంబమూర్తి, సూర్యం,చల్లా శ్రీనివాస్, అయ్యప్ప టెంపుల్ చైర్మన్ సదానంద, మండల రాము మార్కెట్ యార్డ్ చైర్మన్ రాంబాబు, ఎట్టి హరికృష్ణ. ఆలెం కిరణ్. సురేందర్. పద్మ, పార్వతి, మున్సిపల్ కౌన్సిలర్లు కొక్కు నాగేశ్వరరావు , పత్తి స్వప్న, ఆజాం, నవీన్,వారా రవి గిన్నారపు రవి, పట్టణ నాయకులు జాఫర్, జెట్టి కిషోర్, ఐజాక్, జాన్సన్, సోను, హరినాథ్, మహిళలు, యూత్ నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నేడే ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా రాంబాబు ప్రమాణ స్వీకారం

**హాజరు కానున్నరాష్ట్ర మంత్రులు పొంగులేటి, తుమ్మలపల్లి**




**ఇల్లందు టౌన్, సూర్య( మేజర్ న్యూస్)–** ఇల్లందు మండలం మాణిక్యరం గ్రామానికి చెందిన బానోతు రాంబాబు ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా ఆదివారం స్థానిక మార్కెట్ యార్డులో ప్రమాణ స్వీకారం చేయనున్నారని ఎమ్మెల్యే కోరం కనకయ్య పేర్కొన్నారు.శనివారం ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ ఈ ప్రమాణ స్వీకారానికి రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలపల్లి నాగేశ్వరరావు, మహబూబాబాద్ జిల్లా ఎంపీ పోరిక బలరాం నాయక్, వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్, పినపాక శాసనసభ్యులు హాజరుకానున్నారని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు వార్డు కౌన్సిలర్లు, వార్డు మెంబర్లు, మహిళా కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకురాళ్లు, కార్యకర్తలు, అభిమానులు పట్టణ మండల వార్డు మెంబర్లు వేలాదిగా రావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి11 నెలలు మాత్రమే అయిందని రైతులు ఇబ్బంది పడే తరుణంలో రైతాంగానికి మేలు చేకూర్చేందుకు,రైతులకు ఉపయోగపడేందుకు, సకాలంలో ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బానోతు రాందాస్ ను నియమించడం పట్ల రైతుల అదృష్టంగా తను భావిస్తున్నట్లు తెలిపారు. రైతులకు కావలసినటువంటి ధరలను ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు చర్యలను తీసుకోబోతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో ఉన్న ఎనిమిది మండలాలకు సంబంధించి కారేపల్లిలో సీసీఐ ద్వారా మంచి రేటుతో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ మండల పార్టీ అధ్యక్షులు దొడ్డ డేనియల్, పులి సైదులు, ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మన్ ఎదలపల్లి అనసూయ, ఇల్లందు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పులిగండ్ల మాధవరావు, మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ కోరి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మడుగు సాంబమూర్తి సీనియర్ నాయకులు బొల్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్,ఈసం నరసింహారావు,మాజీ ఎంపీపీ చీమల నాగరత్నమ్మ మున్సిపల్ వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా , మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు కూరగాయల జానీసేట్,హరిహర క్షేత్రం సదానందం, ఎంపీటీసీ పోణం సురేందర్, ఇల్లందు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కోకో నాగేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్లు ఆజాం, అంకపాక నవీన్ కుమార్,గిన్నారపు రవి, వార రవి, మహిళా సంఘం పట్టణ అధ్యక్షురాలు గాలిపల్లి స్వరూప, సోను, హరినాథ్, ఐజాక్ జాన్సన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి జాఫర్, ఎట్టి హరికృష్ణ, ఆలేం కిరణ్, మహిళా నాయకురాలు పద్మ, పార్వతి,మహిళా కౌన్సిలర్ పత్తి స్వప్నతదితరులు పాల్గొన్నారు.

# మినీ అంగన్ వాడి నూతన బిల్డింగ్ ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు





**పినపాక సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం పొట్లపల్లి గ్రామపంచాయితీ గడ్డిగూడెం గ్రామంలో గిరిజన సంక్షేమ శాఖ వారు10 లక్షల అంచనా వ్యాయంతో నిర్మించిన మినీ అంగన్వాడి నూతన బిల్డింగ్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు, 50 లక్షల వ్యాయంతో మల్లారం పంచాయతీలో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. ప్రభుత్వ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు ఎమ్మెల్యే సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పినపాక నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని, ప్రభుత్వం అందిస్తున్న అన్ని సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందే విధంగా కృషి చేస్తామని, ఏ సమస్య ఉన్న నేరుగా తమ దృష్టికి తేవాలని తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సామర్థ్యాల పెంపుకు కృషి చేయాలి : ఎంఇఓ ప్రసాదరావు





**అశ్వారావుపేట సూర్య, (మేజర్న్యూస్)–** విద్యార్థుల కనీస సామర్థ్యాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఇఓ ప్రసాదరావు అన్నారు. శనివారం అశ్వారావుపేట కాంప్లెక్సు పరిధిలోని అల్లూరి సీతారామరాజు నగర్, బిసి కాలనీ ప్రాథమిక పాఠశాలలను ఎంఇఓ ఆకస్మికంగా సందర్శించారు. ప్రార్థన సమయానికే ఎఎస్ఆర్ నగర్ పాఠశాలకు చేరుకొని పాఠశాలలో ప్రార్థన జరిగే తీరును పరిశీలించారు. అనంతరం బి.సి.,కాలనీ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. వర్క్ బుక్స్, మధ్యాహ్నభోజన రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్క్ బుక్స్ కరక్షన్ వెంటనే చేయాలని సిలబస్కు అనుగుణంగా వర్క బుక్స్ ను పూర్తి చేయించాలని, ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, ప్రతిరోజు గ్రంథాలయ పిరియడ్ నిర్వహించాలని, గ్రంథాలయానికి కేటాయించిన గదులలోనే నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సిఆర్పి ప్రభాకరాచార్యులు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మెస్, కాస్మోటిక్ చార్జీల పెంపుపట్ల హర్షం



**అశ్వారావుపేట సూర్య, (మేజర్న్యూస్)–** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని సంక్షేమ గురుకుల హాస్టల్ లో విద్యార్థులకు మెస్ చార్జీలు మరియు కాస్మోటిక్ ఛార్జీలు పంపు పట్ల స్థానిక మహాత్మ జ్యోతిరావు పూలే బిసి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రేణుక రాణి హర్షం వ్యక్తం చేశారు. మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీల పెంపుదల విద్యార్థుల యొక్క సర్వతోమాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వందేళ్ల సుదీర్ఘ చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీది..ఉత్సవాలకు సిద్ధం కావాలి

### సిపిఐది నిర్మాణ, సిద్ధాంత బలం

### 479 పంచాయతీలు, 124 మున్సిపల్ వార్డుల్లో ఎర్ర జెండా రెపరెపలాడాలి

### రాష్ట్ర ప్రభుత్వం నూరు శాతం రైతు రుణమాఫీ చేయాల్సిందే

### రైతు భరోసా, రేషన్ కార్డులు, పెన్షన్లపై ప్రభుత్వం దృష్టి సారించాలి

### పంటల ధరలను నిర్ణయించడంలో కేంద్రం విఫలం

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

### ఉత్సహంగా సిపిఐ జిల్లా స్థాయి కౌన్సిల్ సమావేశం




**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** భారత కమ్యూనిస్టు పార్టీది వందేళ్ల సుదీర్ఘ చరిత్రని, ఈ చరిత్రను ప్రజలకు వివరించాలని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయి కౌన్సిల్ సమావేశం పాల్వంచ 'సిఆర్ భవన్'లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ సిపిఐది నిర్మాణ, సిద్ధాంత బలం అని అన్నారు. జిల్లా వ్యాపితంగా వందేళ్ల ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని 476 గ్రామపంచాయతీలు, 124 మున్సిపల్ వార్డుల్లో ఎర్రజెండా రెపరెపలాడాలని, ఉత్సవాలను పండువలా నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. షరతులు, ఆంక్షలు లేకుండా రూ.2 లక్షల రైతు రుణాలను మాఫీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, ప్రతిపక్షాల నోళ్లు మూయించేందుకు, ప్రభుత్వంపై రైతులకు నమ్మకాన్ని కలిగించేందుకు ఇదొక్కటే మార్గమని అన్నారు. రుణమాఫీ జాప్యం రైతుల్లో ప్రభుత్వంపై నమ్మకం కోల్పోయే పరిస్థితి ఏర్పడుతోందన్నారు. ఖరీఫ్, రబీతో కలిపి రెండు దఫాలుగా రైతు భరోసా చెల్లించాల్సి ఉండగా నేటికీ దీనిపై స్పష్టత ఇవ్వలేకపోతోందన్నారు. రైతు భరోసా, రేషన్ కార్డులు, పెన్షన్లు వంటి ప్రధానమైన సంక్షేమ పథకాలపై ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఉందని, పథకాల అమలు జాప్యం ప్రభుత్వానికి చేటు చేస్తుందన్నారు. బిసి కులగాణను స్వాగతిస్తున్నామని, ఐతే ఎస్సి, ఎస్టీ, మైనార్టీల లెక్కలు కూడా తేల్చాల్సిన భాద్యత ప్రభుత్వంపై ఉందన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులవల్లే రాష్ట్రానికి లోటు బడ్జెట్ ఏర్పడిందని, దీన్ని చక్కదిద్దేందుకు రాష్ట్ర మంత్రివర్గం సమిష్టిగా శ్రమించాలని సూచించారు. కేంద్రం తీసుకున్న జమిలి ఎన్నికల విధానాన్ని సిపిఐ వ్యతిరేఖిస్తోందని, ఈ ఎన్నికలు రాజ్యాంగానికి విరుద్ధమని, కేంద్ర నిర్ణయాన్ని అడ్డుకొని తీరుతామన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కేవలం మతంపైనే మనుగడ సాగిస్తోందని, మతంపేరుతో ఓట్లు దండుకునే ప్రయత్నంలో భాగంగానే జమిలి ఎన్నికల జపాన్ని వల్లిస్తోదని విమర్శించారు. పంటలను ధరలపై కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా రైతులను నష్టాల ఊభిలోకి నేడుతోదని విమర్శించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందిస్తూ వాటి పరిస్కారంకోసం కార్యకర్తలు కృషి చేయాలని తద్వారా పార్టీని మరింత బలోపేతం చేయాలనీ కోరారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా జిల్లా రాజకీయ పరిస్థితులు, భవిష్యత్తు కర్తవ్యాలపై వివరించారు. మున్నా లక్ష్మి కుమారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య, ఎండి మౌలానా, జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాధం, సరెడ్డి పుల్లారెడ్డి, కె సారయ్య, కల్లూరి వెంకటేశ్వర్ రావు, ఎస్ డి సలీం, చంద్రగిరి శ్రీనివాసరావు, నరాటి ప్రసాద్, రావులపల్లి రవికుమార్, రేసు ఎల్లయ్య, చంద్ర నరేంద్ర కుమార్, దేవరకొండ శంకర్, మండల కార్యదర్శులు వి పూర్ణచందర్ రావు, ఏ సాయిబాబు, వాసిరెడ్డి మురళి, జి రామకృష్ణ, యూసుఫ్, వి రమేష్, బంధం నాగయ్య, భూక్యా దస్రు, గుగులోత్ రాంచందర్, డి సుధాకర్, కేశవరావు, వి సతీష్, ధర్మ, జిల్లా సమితి సభ్యులు, ప్రజా సంఘాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

# సీతారామ ఏన్కూర్ లింక్ కెనాల్ వద్ద రైతుల ఆందోళన




### భూ నిర్వాసితులకు రూ 25 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్

### ప్రభుత్వం రైతులకు అన్యాయం చెయ్యాలని చూస్తుందని ఆవేదన

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)–** సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఏన్కూర్ లింక్ కెనాల్ వద్ద శనివారం వినోభనగర్,జూలూరుపాడు గ్రామాలకు చెందిన రైతులు ఆందోళన చేపట్టారు.ఆందోళన ను ఉద్దేశించి రైతులు ముదిగొండ రమేష్,కుంచాల వాణి,జి రమేష్ మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు ఏన్కూర్ లింకు కెనాల్ నిర్మాణ ప్రారంభ సమయంలో జిల్లాకు చెందిన రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరావు, బట్టి విక్రమార్క,పొంగులేటి శ్రీనివాసరెడ్డి వినోభనగర్, ఏన్కూరు లింక్ కెనాల్ సందర్శనలో భాగంగా భూ నిర్వాసితులకు 20 లక్షలు నష్టపరిహారాన్ని అందిస్తామని ప్రకటించారని తెలిపారు.రెండు గ్రామాల రైతులు రూ 25 లక్షలను నష్టపరిహారం చెల్లించాలని కోరామని, మంత్రులు రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు.నేటికీ మంత్రులు,ప్రభుత్వ అధికారులు రైతులకు నష్టపరిహారం చెల్లించకుండా పనులను ముగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.గత నెల 29న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జె కాశయ్య జూలూరుపాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏన్కూర్ లింక్ కెనాల్ భూ నిర్వాసితులైన రైతులతో గ్రామ సభను ఏర్పాటు చేసి ప్రభుత్వం కాలువకు భూమిని కోల్పోయి పట్టా భూములు ఎకరాకు రూ 13 లక్షల 50 వేలు ఇస్తామని ప్రకటించారని, పట్టా కాగితాలు లేని ఎస్టీ భూములకు రూ 8 లక్షలు, బిసి, ఓసి ఇతరుల భూములకు రూ 5 లక్షల ఇస్తామని ప్రకటించడంతో నష్టపరిహారం ఆమోదకరంగా లేకపోవడంతో రైతులు గ్రామ సభను ముకుమ్మడిగా బహిష్కరణ చేసి బయటకు వచ్చామని తెలిపారు.వెంటనే లింక్ కెనాల్ వద్ద జరుగుతున్న కాలువ పనులను నిలిపి వేశామని తెలిపారు.స్థానిక రైతుల సమస్యను అధికారులు ప్రభుత్వానికి తెలియచేయ్యడానికి రెండు రోజుల సమయం ఇవ్వాలని కోరడంతో శుక్రవారం వరకు వేచి చూసామని,తమను సంప్రదించకుండా, సమాచారం ఇవ్వకుండా కాలువ నిర్మాణం పనులు శనివారం ప్రారంభించడంతో పనులను నిలిపివేశామని అన్నారు.ప్రభుత్వం రైతులను మోసం చెయ్యాలని చూస్తోందని,సీతారామ ప్రాజెక్టు ప్రధాన కాలువ నిర్మాణంలో కొంత భూమిని కోల్పోయామని,మరల ఏన్కూర్ లింకు కెనాల్ లో ఉన్న కాస్త భూమిని పోగొట్టుకున్నామని,ప్రభుత్వం నష్టపరిహారం 25 లక్షలు చెల్లిస్తుందనుకుంటే ఇప్పుడు ఎస్టీ, బిసి,ఓసి లని రైతులను విడగొట్టాలని చూడడం సమంజసం కాదని తెలిపారు. ఏన్కూర్ లింక్ కెనాల్ నిర్మాణంలో 31 మంది రైతులకు చెందిన 29 ఎకరాల 14 గుంటల భూములు పోయాయని,ప్రభుత్వం, అధికార యంత్రాంగం భూమిని కోల్పోయిన నిర్వాసితులకు రూ 25 లక్షల నష్టపరిహారం చెల్లించాలని రైతులు కోరారు.ఈ కార్యక్రమంలో ముదిగొండ రమేష్, కుంచాల వాణి, చప్పిడి ప్రసాద్,జి నరసింహారావు,అనుమల్ల రాధాకృష్ణ, జి రమేష్, సిరపరపు నరసింహారావు,బండారు మల్లయ్య, జి శ్రీనుఎట్టి సునీత, కుంచాల కోటేశ్వరరావు, సిరికొండ పుష్పరాజ్యం, జి సైదులు, గుగులోత్ రెడ్డి, విజయ కుమార్, జి శ్రీనివాసరావు,కే శివ,ఆర్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# రీజినల్ స్థాయి చేస్, క్యారమ్స్ పోటీలను ప్రారంభించిన జియం ఆనంద్



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఇల్లందు ఏరియా వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రీజినల్ స్థాయి (మణుగూరు, ఇల్లందు ఏరియా) చెస్, క్యారమ్స్ క్రీడా పోటీలను ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ ఈ రోజుల్లో చదరంగం ప్రపంచ ఆటలలో ప్రఖ్యాతి వహిస్తుందని, ఈ ఆటను క్లబ్బులలోను, ఇంటర్నెట్ లో ప్రపంచ వ్యాప్తంగా ఆడతున్నారన్నారు. చదరంగం ఆడడం బుద్ధికి కసరత్తుగా కొంతమంది గుర్తిస్తారని,చదరంగం, క్యారమ్స్ ఆటలో మేధా శక్తి, విజ్ఞాన పరిజ్ఞానం, వ్యూహాత్మకత, కళానైపుణ్యం కలిసి ఉంటాయని, ఈ క్రీడా పోటీలను ప్రతి సంవత్సరం సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా నిర్వహిస్తుందని అన్నారు.యువ ఉద్యోగులు క్రీడలపై మక్కువ చూపి క్రీడలలో రాణించి ఇల్లందు ఏరియాకు సింగరేణి సంస్థ కు మంచి పేరును తీసుకురావాలని తెలిపారు. అనంతరం చెస్, క్యారమ్స్ పోటీలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టూ జిఎం బొల్లం వెంకటేశ్వర్లు, డీజిఎం పర్సనల్ జీవీ మోహన్ రావు, అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్ జాన్ వెస్లీ, గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్, ప్రతినిధ్య సంఘం ఉపా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, క్రీడల సమన్వయకర్త రమేష్ సింగ్, జనరల్ కెప్టెన్ అన్వర్, ఇతర అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# జెఈఈ మెయిన్స్ రాసే ముస్లింలు ఈ డబ్ల్యు ఎస్ కోటా ను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా మైనార్టీ అధ్యక్షులు యాకూబ్ పాషా



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** జనవరి – 2025 లో జరగనున్న జేఈఈ మెయిన్స్ కు హాజరయ్యే ముస్లిం విద్యార్థులందరూ ఈ డబ్ల్యు ఎస్ కోటా లో దరఖాస్తు చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ అధ్యక్షులు యాకూబ్ పాషా శనివారం ఒక ప్రకటన లో తేలిపారు. ఈడబ్ల్యూఎస్ కోటా లో దరఖాస్తు చేసుకున్నట్లైతే 10 శాతం రిజర్వేషన్లు వర్తిస్తాయని, కావున ముస్లిం విద్యార్థులు తమ సమీప ఈ–సేవ కేంద్రంలో ఈడబ్ల్యూఎస్ సర్టిఫికేట్ కొరకు ఆన్లైన్ చేసుకోవాలని కోరారు. అర్హులైన, ఆసక్తి కలిగిన వారు ఈ నెల 28 వరకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ డబ్ల్యు ఎస్ సర్టిఫికెట్ లు పొందే క్రమంలో ఇబ్బందులు ఎదురైతే 8520860785 నంబరు కు సంప్రదించాలని అన్నారు.

# చీకటి కార్తీక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ జన్మదిన వేడుకలు





**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** ఎమ్మెల్సీ, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు బల్మూరి వెంకట్ జన్మదిన వేడుకలు జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ చీకటి కార్తీక్, పొంగులేటి శ్రీనన్న యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా విద్యానగర్ లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేసిన అనంతరం రామవరం మాతశిశు హాస్పిటల్ లో పెషేంట్ లకు బ్రేడ్స్, పండ్లు పంపిణి చేసారు. ఈ సందర్బంగా వారు వారు మాట్లాడుతు అతి చిన్న వయస్సులో ఎన్ఎస్ యుఐ రాష్ట్ర అధ్యక్షులుగా విద్యార్థుల సమస్యల పట్ల నిరంతరం పోరాటం చేస్తూ వారి మన్నలను పొందుతూ సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ప్రోత్సాహంతో ఎమ్మెల్సీ పదవి చేపట్టి విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై అలుపెరుగనిపోరాటం చేసారని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల విద్యార్థిని విద్యార్థుల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నటువంటి బలుమూరి వెంకట్ ఇంకా ముందు ముందు అనేక ఉన్నతమైన పదవులు అలంకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓళ్లపల్లి రాంబాబు, పవన్, రాము, మతిన్, రాము, సంపత్, సాయికృష్ణ, వెంకటేష్, సాయి ప్రకాష్, సాయి రాజ్, మహేష్, మౌనిశ్, శివ, టిల్లు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఏఎంసీ మహిళా చైర్మన్

## -భాగం నీరజాదేవి ప్రభాకర్ చౌదరి



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ నవంబర్ 2 :** మండల పరిధి యర్రబోయినపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కల్లూరు ఏఎంసీ మహిళా చైర్మన్ భాగం నీరజాదేవి ప్రభాకర్ చౌదరీ లు లాంచనంగా ప్రారంభించారు శనివారం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ మద్దతు ధర పొందేలా రైతులు తమ ధానాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన దాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించాలని ఆమె కోరారు దిగుబడి అయిన ధాన్యాన్ని ఆరబెట్టుకునే తేమశాతం లేకుండా చూసుకోవాలని రైతులకు ఆమె సూచించారు అంతేకాకుండా దళారుల చేతిలో ఏ రైతు కూడా మోసపోవద్దని రైతులు తమ ధాన్యాన్ని నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తరలించాలని కోరారు రైతన్నలు ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏఎంసీ మహిళా చైర్మన్ భాగం నీరజాదేవి ప్రభాకర్ చౌదరీ లు కోరారు ఈ కార్యక్రమంలో ఏఎంసీ మహిళా చైర్మన్ భాగం నీరజాదేవి ప్రభాకర్ చౌదరి, మండల తహసిల్దార్ పులి సాంబశివుడు ఎంపీడీవో చంద్రశేఖర్ వ్యవసాయ అధికారిణి యం రూపా పోట్రు సత్యం రాము కాకర్ల రంగారావు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డైట్ చార్జెస్ కాస్మోటిక్ చార్జెస్ పెంపుపై హాస్టల్ విద్యార్థుల హర్షం



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారు సంక్షేమ వసతి గృహాలు రెసిడెన్షియల్ హాస్టల్స్‌కి డైట్ చార్జెస్ కాస్మోటిక్ చార్జెస్ పెంచటంపై ఖమ్మం నగరంలోని ప్రభుత్వ ఎస్సీ బాలుర హాస్టల్ (బి), విద్యార్థులు ప్లకార్డుల ప్రదర్శనతో వారి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వసతి గృహ సంక్షేమ అధికారి కోటపాటి రుక్మారావు "ప్రజా ప్రభుత్వం" పెంచిన చార్జెస్ వివరాలను విద్యార్థులకు వివరించారు, అవి 3వ తరగతి నుంచి 7వ తరగతి విద్యార్థులకు 1330 రూపాయలు, 8, 9, 10, విద్యార్థులకు 1540 రూపాయలు, కళాశాల విద్యార్థులకు 2100 రూపాయలు, అదేవి ధంగా బాలురకు కాస్మోటిక్ చార్జెస్ 150 - 200 రూపాయలు, బాలికలకు 175 - 275 రూపాయలు పెంచినట్లు చెప్పారు.గతం కంటే 40 శాతం పెంపుదల పట్ల విద్యార్థులు వారి సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ,మంత్రుల ఫోటోలు, అధికారుల ఫోటోలు, పెంచిన చార్జీల ప్లకార్డులు ప్రదర్శిస్తూ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాలుగో తరగతి సిబ్బంది నరేష్, వెంకన్న, పాల్గొన్నారు

# మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు: ఎస్సై సంధ్య





**మధిర, సూర్య మేజర్ న్యూస్:** మైనర్ బాల బాలికలు వాహనాలు నడిపితే కఠిన చర్యలు ఉంటాయని మధిర టౌన్ ఎస్ఐ ఎన్. సంధ్య అన్నారు. స్థానిక వైయస్సార్ సెంటర్లో మైనర్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్ పై శనివారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ట్రాఫిక్ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై సంధ్య మాట్లాడుతూ.. తల్లిదండ్రులు మైనర్ బాలబాలికలకు వాహనాలు ఇవ్వొద్దని, .మైనర్లకు వాహనాలు ఇచ్చినా ఎంవీ యాక్ట్ క్రింద తల్లిదండ్రులపై లేదా వెహికల్ ఓనర్ పై కేసులను నమోదు చేయడం జరుగుతుందని ఈ సెక్షన్ల క్రింద నేరం రుజువైతే జైలు శిక్ష, లేదా జరిమానా విధించడం జరుగుతుందన్నారు. వాహనదారులకు జరిమానాలు విధించడం వారి అభిమతం కాదని, రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై ఫైనులు విధిస్తామన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే 70 శాతం ప్రమాదాల భారీ నుండి తప్పించుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తోపాటు వాహనదారులు పాల్గొన్నారు.

# పల్లా జాన్ రాములు 86వ జయంతి సందర్భంగా పల్లా కిరణ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం





**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):-** పేదల పక్షపాతి, పీడిత ప్రజల నాయకులు స్వర్గీయ కీర్తి శేషులు పల్లా జాన్ రాములు 86 వ జయంతి సందర్భంగా వారి కుమారుడు పల్లా కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో పెద్దలకు, మహిళలకు, చిన్నారులకు ఉచిత పరీక్షలు మందులు ఉచితంగా ఇచ్చారు. ప్రతి సంవత్సరం పల్లా కిరణ్ కుమార్ వారి నాన్న జ్ఞాపకార్థం అనేక సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కరోనా సమయంలోనూ వరదల సమయంలోనూ ప్రజలకు అండగా నిలిచి వారికి నిత్యావసర సరుకులు, త్రాగునీరు, మందులు మరియు బట్టలు పంపిణీ చేసినారు. ప్రత్యేకంగా క్యాన్సర్ తలసేమియా రోగులకు ఉచిత క్యాంపులు, రక్తదాన శిబిరాలు నిర్వహించారు. ఉన్నత చదువులు చదువుకోవాలనుకునే పేద పిల్లలు ఫీజు కట్టలేని స్థితిలో ఉండగా పల్లా కిరణ్ కుమార్ వారికి ఆర్థిక సహాయం చేసి వారికి అండగా నిలబడ్డారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గులగట్టు ఎల్లయ్య (రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్), సుఖభోగి కోటేశ్వర రావు (రిటైర్డ్ లెక్చలర్), చిలకబత్తిని కనకయ్య, సి. హెచ్ రాజశేఖర్, రవి కిషోర్, తిరుమలరావు, పల్లా పవన్, దార శ్రావణ్ , పల్లా స్పందన ,అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):** రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరం రావు, ఐకెపి ఎపిఎం పద్మలత, ఎస్సై కడగండ్ల మధుబాబు లు కోరారు. శనివారం మండల పరిధిలోని రాయన్నపేట, లక్ష్మీపురం, బ్రాహ్మణపల్లి గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తాము పండించిన పంటలు దళారుల చేతిలో అమ్ముకుని మోసపోవద్దనే ఉద్దేశంతో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మరుపల్లి ప్రేమ్ కుమార్, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, చింతకాయల వెంకటేశ్వర్లు వెదుళ్ళ నాగరాజు యంగల రాజ్ కుమార్, ఐకెపి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ చేసిన రేపాల కు అభినందనలు తెలిపిన ఆర్ జె సి కృష్ణ



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్** రేపాల నాగేశ్వర రావు ఉద్యోగ విరమణ సందర్భం గా ఆయనకు ఎస్.బి. ఐ.టి., ఆర్జేసి విద్యా సంస్థల అధినేత గుండాల కృష్ణ సాలువ సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రెజొనెన్స్ శ్రీధర్ ,శ్రీ కె. శేఖర్ , జి. కృష్ణ మోహన్ తదితరులు పాల్గొన్నారు..

# పంట నమోదు పర్యవేక్షణ



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...** క్రాప్ బుకింగ్ ఎన్వాన్మెంట్ యాప్ లో పంట నమోదు కార్యక్రమం పర్యవేక్షణకు జిల్లా వ్యవసాయ అధికారి ఖమ్మం ధనసిరి పుల్లయ్య అడవిమల్లెల రెవెన్యూ గ్రామం లో పర్యటించారు. పంటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ప్రసాద్ రాజు, వ్యవసాయ విస్తరణ అధికారిణి, కొండ్రుపాడు సమంత పాల్గొన్నారు.

# పసుమర్తిని సన్మానిస్తున్న తెలంగాణ గ్లామర్ పాఠశాల చైర్మన్ జానీమియ



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ నవంబర్ 2 :** కల్లూరు లోని తెలంగాణ గ్లామర్ పాఠశాలలో శనివారం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా ఎంపికైన పసుమర్తి చందర్రావు ను యాజమాన్యం శాలువాలతో అంగరంగ వైభవంగా సత్కరించారు ఈ సందర్భంగా తెలంగాణ గ్లామర్ పాఠశాల యాజమాన్యం చైర్మన్ జాన్మియా మీడియాతో మాట్లాడుతూ పసుమర్తి రాజకీయంగా మరెన్నో పదవులను అలంకరించాలని ఆకాంక్షిస్తూ సామాజికంగా కల్లూరు ఇరు ప్రక్కల పలు గ్రామాలలో పసుమర్తి అందరితో అన్యోన్యంగా ఉండటంతో పాటు వారికి ప్రతి విషయంలోనూ చేదోడు వాదోడుగా ఉండటం వలననే ఇటువంటి మంచి అవకాశాలు దక్కుతున్నాయని జాన్మియ అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రంజిత్ రెడ్డి ఎకడామిక్ డైరెక్టర్ కేశవరావు హెచ్ఎం ఇందిరా త్రియాబంకరావు (రాజా) ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో పొలంబాట



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్** సింగరేణి(కారేపల్లి నవంబర్02) మండలంలోని విద్యుత్ శాఖ అధికారులు శనివారం కారేపల్లి క్రాస్ రోడ్డులోని విద్యుత్ సబేస్టేషన్ పరిధిలోని రామలింగాల పల్లిపరిధిలో పోలంబాట చేపట్టారు.డిఈ రామారావు మాట్లాడుతూ..ప్రభుత్వం ఆదేశానుమేరకు 17వరకు రైతులతో పోలంబాట ఉందన్నారు.దీనిలో బాగంగానే విశ్వనాధపల్లి పంచాయతీ పరిధిలోని రామలింగాలపల్లిలో కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వ్యవసాయ మోటర్ను కెపాసిటర్లు బిగించడం వలన కలిగే లాభాలు గురించి వివరించారు.మోటర్లపై పడే ఓల్టేజి హెచ్చుతగ్గులు ట్రాన్స్ఫార్మర్పై పడే ఓవర్ లోడ్ గురించి.భద్రతసూచనలు చేశారు. ఈకార్యక్రమంలో కొత్తలింగా ఏడిఏ ఆనందకుమార్,ఏఈ సుధకర్ రేడ్డి సబ్ స్టేషన్ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య

ఆదివారం 03 నవంబర్ 2024

# గౌడ జాతి అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలి

## -సినీ నటుడు సుమన్ , - సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న సుమన్







**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

గౌడ జాతి అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని గౌడ కుటుంబాలను గౌడ సోదరులే ఆదుకోవాలని సినీ నటుడు హీరో సుమన్ పిలుపు నిచ్చారు. పెనుబల్లి మండలం వీఎం బంజర్ గ్రామంలో సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి ప్రముఖ సినీ నటులు హీరో సుమన్ తల్వార్, ఎమ్మెల్యే రాగామయి హాజరయ్యారు. ఎమ్మెల్యే రాగామయి తో కలిసి విగ్రహాన్ని ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా నటుడు సుమన్ మాట్లాడుతూ... సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ కు హాజరవడం ఆనందంగా ఉందని అన్నారు. గౌడ కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడి ఉన్నాయని అన్నారు. గౌడ జాతి అభివృద్ధికి గౌడ జాతి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. గౌడ కుటుంబాలను ఆదుకోవాల్సిన అవసరం జాతికి ఉందని తెలిపారు. గౌడ జాతి అభివ ృద్ధి చెందాలంటే ఉన్నత చదువులు చదువుకోవాలని తెలియజేశారు. సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలతో జాతి ముందుకు సాగాలని కోరారు. 46 సంవత్సరాలుగా ఇండస్ట్రీలో కొనసాగుత ున్నానని అన్ని వర్గాలు ,కులాలు, మతాలు, ఆదరించడంతోనే తాను ఈ స్థాయికి చేరుకున్నానని అన్నారు. ఎన్ని అవాం తరాలు ఎదురైన ప్రతి ఒక్కరూ ఉన్నత స్థానాలకు ఎదిగే ందుకు కృషి చేయాలని అన్నా రు. గౌడ సోదరులు ఒక్కటై పాపన్న గౌడ్ స్ఫూర్తితో ము ందుకు సాగాలని సినీ నటుడు సుమన్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వేముల నరసి ంహారావు, చలమాల విఠల్ రావు, వంగా గిరిజా పతి, మల్లెల శ్రీనివా సరావు, బుజ్జూరి నాగేశ్వరావు, మేర్ల ఏడుకొ ండలు,చింతపాటి వెంకటే శ్వరావు, చెల్లారి వెంకటేశ్వరరావు, నాగుల రాంబాబు, మిర్యాలగూడ ఆర్టీవో, పంది వెంకటేశ్వరావు, భానోతు జగన్, వంగా దామోదర్, వంగా చిన్న పండు, వేముల వెంకటేశ్వరావు, బొర్రా కోటేశ్వరరావు, ఈవి రమేష్, బొర్రా వెంకటేశ్వర్లు, పొట్లపల్లి వెంకటేశ్వర్లు, మల్లెల రాజ, మేకతోట్టి కాంతయ్య, వంకాయల పాటి వెంకటేశ్వరావు, చీకటి రామారావు, బండి వెంకటేశ్వర్లు, చలమాల నరసింహారావు, వేముల బాబురావు, కుక్కా వెంకటేశ్వరావు, కొనకాల వేంకటస్వామి, పానగాళ్ల పద్మ కేశవులు, గోదా చెన్నారావు, చీపు వెంకటేశ్వర్లు, పర్స చెన్నారావుతదితరులు పాల్గొన్నారు.



# మొలకెత్తని విత్తనాలపై ఫిర్యాదు అందలేదు :-వి.మధుసూదన్

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**

"నేటి దినపత్రిక సూర్య"లో "నకిలీ భూతం- రైతుకు శాపం" అనే శీర్షికతో ప్రచురితమైన వార్తపై స్పందించిన జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి వి.మధుసూదన్ మాట్లాడుతూ ఈ ఘటనపై నర్సరీ యజమానులు గాని,రైతులు గాని సంబంధిత శాఖలైన వ్యవసాయ మరియు ఉద్యాన శాఖలకు ఎటువంటి ఫిర్యాదు చేయ లేదని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమండల పరిధిలోని ముద్దునూరు గ్రామంలోని కోడూరు వెంకటనారాయణ కు చెందిన శ్రీ లక్ష్మి శ్రీనివాస నర్సరీ, కోడూరు లక్ష్మీనారాయణకు చెందిన శ్రీ లక్ష్మి బాలాజీ నర్సరీ చెందిన యజమానులు ముదిగొండ మండలంలోని శ్రీ బాలాజీ సీడ్స్ నుండి రెండు కేజీల భాగ్య మిరప విత్తనాలను జూన్ నెలలో తీసుకొని వచ్చి అదే నెలలో వారి నర్సరీ నందు విత్తనాలు నాటిన మొలకెత్తుకపోవటంతో నర్సరీ యజమానులు సమస్యను బాలాజీ సీడ్స్ యజమానికి తెలియజేయగా విత్తనాలకు అయిన ఖరీదును బాలాజీ సీడ్స్ వారు తిరిగి చెల్లించినట్లు తమకు ఇచ్చిన లేఖలో పేర్కొన్నట్లు తెలిపారు.

# సత్తా చాటిన సత్తుపల్లి బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



శనివారం ఖమ్మం జిల్లా తనికెళ్ళ లో అండర్-17 , అండర్-14 బాలికల విభాగంలో ఖమ్మం జిల్లా యోగా టీమ్ కొరకు సెలెక్షన్స్ జరిగాయి ఈ సెలెక్షన్స్ లో సత్తుపల్లి బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు మంచి ప్రతిభను చూపి ఏకంగా ఏడుగురు సెలెక్ట్ అయ్యారు. అండర్ -14 విభాగం లో ఎస్.కె ముస్కాన్ 6 క్లాస్, ఎస్ కే. ఆశాబీ 6 క్లాస్, జీ.కావ్య 7 క్లాస్, పి. వర్షిత 8క్లాస్. అండర్ -17 విభాగం లో పి. శ్రీవల్లి 9 క్లాస్ , సిహెచ్ . నాగశ్రీ 9 క్లాస్ గ్. క్రాంతి 8 క్లాస్ వీరు యోగాసనాలలో అత్యంత ప్రతిభను కనబరచి ఏకంగా ఒకే పాఠశాల నుండి ఏడుగురు ఖమ్మం జిల్లా టీమ్ లో సెలెక్ట్ అయ్యారు. వీరు ఈ నెల 5 వ తేదిన వరంగల్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొననున్నారు. రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనే క్రీడాకారులను వీరికి శిక్షణ ఇచ్చిన పి.డి చీకటి శ్రీదేవి ని, పాఠశాల హెచ్ఎం నీరుడు నాగేశ్వర రావు , పాఠశాల స్టాఫ్ అందరూ అభ్నందించారు.

# రైతులు ఆర్థిక స్వాలంభన సాధించాలి

## -మంత్రి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్జీ దయాకర్ రెడ్డి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ ప్రభుత్వం రైతులను ఆర్థికంగా నిలిపేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్జీ తుంబూరు దయాకర్రెడ్డి పేర్కొన్నారు.మండలం లోని రాజారాంపేట సోసైటీ ఆధ్వర్యంలో రైతులకు నూతనంగా మంజూరైన రుణాలను శనివారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వం రైతులు ఆర్థిక స్వాలంభన సాధించాలని అనేక పథకాలు ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు.అందులో భాగంగానే రాజారాంపేట సోసైటీలో 140 మంది రైతులకు రూ.58 లక్షలను కొత్తగా రుణాలు అందించినట్లు తెలిపారు. ప్రభుత్వం వ్యవసాయం కు పెద్దపీట వేస్తుందని అన్నారు.సోసైటీలను బలోపేతం చేసేందుకు కార్యచరణ ను రూపొందిస్తున్నట్లు తెలిపారు.అనంతరం మండల కేంద్రంలోని వివిధ గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు,కార్యకర్తలను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ



చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తన్నీరు కృష్ణమూర్తి,చైర్మన్ బాలాజీ, సీఈఓ పి రామకోటయ్య, డాల్డా మాజీ చైర్మన్ కొర్లకుంట నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు భద్రయ్య కుక్కల హనుమంతరావు,వేగినాటి లక్ష్మ నరసయ్య,కొడాలి గోవిందరావు,మేకల వెంకటేశ్వర్లు,కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి గ్రామం మందులవాడ మహిళకు చీరలు పంపిణీ..

## -ఎస్.కె గౌసుద్దీన్



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి నవంబర్02)సింగరేణి గ్రామ పంచాయతీలోని మందులవాడ వీధికి చెందిన బీసీ కాలనీలో బిఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్ శనివారం వాటిలోని ముఠాల వారిగా 20 కుటుంబాల మహిళలకు మందులవాడ మహిళలకు చీరలు కానుకగా అందజేశారు.ఈ సందర్భంగా షేక్ గౌసుద్దీన్ మహిళలతో మాట్లాడుతూ..సింగరేణి గ్రామపంచాయతీలో ఎవరికి ఏ కష్టం వచ్చినా తాను ఆదుకుంటానని భరోసా కల్పించారు.పండుగా సందర్భంగా 20 కుటుంబాలకు చీరలు అందించిన గౌసుద్దీన్ కు సింగరేణి గ్రామ మహిళలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖలీ లూల ఖాన్ సద్దాం హుస్సేన్ షేక్ ఫిరోజ్ గ్రామ మహిళలు ఇతరులు తదితరులు పాల్గొన్నారు.

# తోటి సహా ఉద్యోగికి ఆర్థిక సహాయం చేసిన సింగరేణి ప్రైవేట్ ఉద్యోగులు

## - సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీగార్డ్ ల ఆర్థిక సాయం.

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



మండల పరిధిలోని జలగం వెంగళరావు ఉపరితల గని లో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ గా విధులు నిర్వహిస్తున్న పాలకుర్తి సుందర్ రావు గురువారం నాడు దీపావళి పండగ సందర్భంగా టపాసులు కొని ఇంటికి తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. ఈ ప్రమాదంలో తలకు బలమైన గాయం తో పాటు కాలు విరిగింది . మెరుగైన వైద్యని కి ఖమ్మం మమత ఆసుపత్రికి తరలించారు. వైద్యం పెద్ద మొత్తంలో ఖర్చుతో కూడుకున్నది కావడంతో విషయం తెలుసుకున్న నూతనంగా విధుల్లో చేరిన సహచర సెక్యూరిటీ గార్డులు తమ వంతు సాయం 19 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని సీనియర్ సెక్యూరిటీ గార్డ్ జోసెఫ్, యాక్టింగ్ జమెదార్ నారాయణ, ప్రైవేట్ సెక్యూరిటీ సూపర్వైజర్ గుర్రం రామకృష్ణకు అందజేశారు.ఈ సహా యం అందించిన వారిలో కే. మారేశ్వరరావు, ఎం.అనిల్ కుమార్, పి.సాయికుమార్, ఎం.రాంబాబు తో పాటు మరి కొంతమంది సెక్యూరిటీ గార్డ్స్ ఉన్నారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం 03 నవంబర్ 2024

## విద్యావికాస్‌లో వడ్లమూడి ప్రకృతికి ఘన సన్మానం



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**

విద్యార్థులు ప్రకృతిని ఆదర్శంగా తీసుకుని నిర్ధిష్టమైన ప్రణాళికతో చదివి తమ లక్ష్యాన్ని సాధించాలని ప్రధానోపాధ్యాయురాలు దార సోనియా డేనియల్ అన్నారు. ఇటీవల ప్రకటించిన నీట్ ఫలితాల్లో సత్తా చాటి గాంధీ మెడికల్ కళాశాలలో ఉచిత ఎంబిబిఎస్ సీటు సాధించిన వడ్లమూడి ప్రకృతిని కూసుమంచి మండల కేంద్రంలోని విద్యావికాస్ విద్యానికేతన్ పాఠశాల యాజమాన్యం శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ దేశ భవిష్యత్ ను మార్చేది విద్యార్థులేనని, ప్రతి ఒక్కరూ తల్లితండ్రులకు, సమాజానికి మంచి పేరు తెచ్చేలా ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుని క్రమశిక్షణతో చదవాలని తెలిపారు. అనంతరం విద్యార్థులు ప్రకృతితో ఫోటో దిగి అభినందనలు తెలియజేశారు. తొలుత ఉపాధ్యాయులు ప్రకృతికి స్వీటు తినిపించి, విద్యార్థుల సమక్షంలో శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యాజమాన్యం దార శేఖర్, ఉపాధ్యాయులు వెంకట రమణ, సిజా డాన్, సరిత, ఉష శ్రీ, ఉషారాణి, సునీత, నాగలక్ష్మి, మహేశ్వరి, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## యడవల్లిలో విద్యుత్ శాఖ- పొలం బాట కార్యక్రమం



**ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్:-**

సిఎండి కె.వరుణ్ రెడ్డి ఆదేశాల మేరకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ-పొలంబాట కార్యక్రమాన్ని ముదిగొండ మండలంలోని ఎడవల్లి గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి.రామకృష్ణారావు ఏడిఇ ముదిగొండ ఎమ్ శ్రీనివాస్ ఏఈ ముదిగొండ మరియు సిబ్బంది జే.నరేందర్, బాబు మరియు రైతు సోదరులు గ్రామ పెద్దలు దొంతగాని రామయ్య, పీరయ్య, ధర్మమూర్తి, కందిమల్ల రామయ్య మరియు నాయని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులకు కెపాసిటర్ యొక్క ఉపయోగాల గురించి తెలిపి కెపాసిటర్లు రైతు సోదరులు మోటర్లకు బిగించుకోవాలని కోరడం జరిగింది. అదేవిధంగా రైతులు మోటార్స్ దగ్గర విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ దగ్గర లైన్స్ దగ్గర ఏమైనా రిపేర్లు ఉంటె గనుక వారు సొంతంగా చేసుకోవద్దని ప్రమాదాల బారిన పడువద్దని విద్యుత్ శాఖ సిబ్బంది తో చేయించుకోవాలని కోరారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి....

**-రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**-ధాన్యం నిల్వ చేసేందుకు అవసరమైన ఇంటర్మీడియట్ గోడౌన్ లను గుర్తించాలి**

**-రైస్ మిల్లుల వద్ద తాలు పేరుతో ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదు**

**-ధాన్యం కొనుగోళ్ల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం మంత్రి, హైదరాబాద్ లోని సచివాలయం నుంచి ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా, ధాన్యం కొనుగోళ్లపై తీసుకోవాల్సిన చర్యల గురించి పౌర సరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డి.ఎస్. చౌహాన్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్ధవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నా రు. ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని అన్నారు. సన్న రకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ప్రకటించిందని తెలిపారు. జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళికల ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్, ఇతర సామాగ్రి వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని అన్నారు. దొడ్డు రకం ధాన్యం, సన్న రకం ధాన్య కొనుగోలు కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ రావద్దని అన్నారు. జిల్లాలో రైస్ మిల్లుల వద్ద తాలు పేరుతో ఎటువంటి ధాన్యం కోతలు చేయవద్దని, కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన తర్వాత కొనుగోలు చేయాలని, రైతులకు ఎటువంటి నష్టం రావడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని మంత్రి సూచించారు. జిల్లాలోని రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపు కోసం బ్యాంకు గ్యారంటీ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసిందని, వీటిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లతో సమావేశాలు నిర్వహించాలని, ప్రభుత్వ ఉత్తర్వులు 27 పై చర్చించాలని, రైస్ మిల్లర్లచే బ్యాంక్ గ్యారంటీ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయవచ్చని అన్నారు. రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించని పక్షంలో జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం భద్ర పరిచేందుకు అవసరమైన మేర ఇంటర్మీడియట్ గోడౌన్ సన్నద్ధం చేయాలని, ప్రతి జిల్లాలో ధాన్యం కొనుగోలు ఫోన్ నెంబర్ తో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 48 గంటల్లో చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా సరిహద్దుల వద్ద చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.





కూసుమంచి తహసీల్దార్ కార్యాలయం నుండి వీడియో సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో ధాన్య కొనుగోలుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 323 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, రైతులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా కనీస మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌళిక సౌకర్యాలు, గన్ని బ్యాగులు, టార్పలిన్ లు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజలి, -ప్రాథమిక టీచర్లను ఎన్యుమరేటర్ లుగా నియామకం**

**-నవంబర్ 5 నాటికి హౌస్ లిస్టింగ్ ప్రక్రియ పూర్తి చేయాలి**

**-ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలి**

**-ఇంటింటి సర్వే సన్నద్ధతపై, ధాన్యం, పత్తి కొనుగోళ్లపై వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన అదనపు కలెక్టర్**



**ఖమ్మం, సూర్య బ్యూరో నవంబర్ - 2:**



ఖమ్మం జిల్లాలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. శనివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లాలోని తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, ఎం.ఈ.ఓ లు, సంబంధిత అధికారులతో వీడియో సమావేశం ద్వారా ఇంటింటి సర్వే సన్నద్ధత పై, ధాన్యం, పత్తి కొనుగోళ్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు ప్రాథమిక పాఠశాల టీచర్లను ఎన్యుమరేటర్ లుగా వినియోగించాలని, ప్రాథమిక పాఠశాలలు ఉదయం ఒక పూట మాత్రమే పని చేయాలని, మధ్యాహ్నం నుంచి టీచర్లు ఎన్యుమరేషన్ లో పాల్గొనేలా చూడాలని అన్నారు. సెలవు రోజుల్లో పూర్తి స్థాయిలో ఎన్యుమరేషన్ జరిగేలా ఉండాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యుమరేటర్లను మండలాల వారీగా 10 శాతం రిజర్వ్ తో సహా వెంటనే నియమించి, వారికి శిక్షణ అందజేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రతి సూపర్ వైజర్ పరిధిలో ఒక రిజర్వ్ బృందం ఉండాలని అన్నారు. ప్రతి ఎన్యుమరేటర్ తన పరిధిలో 150 ఇండ్లు ఎక్కడ ఉన్నాయో చూసి, ఇంటి పైన స్టిక్కర్ అతికించాలని, హౌస్ లిస్టింగ్ ప్రక్రియతో స్టిక్కరింగ్ కూడా జరగాలని అదనపు కలెక్టర్ సూచించారు. నవంబర్ 5 నాటికి హౌస్ లిస్టింగ్ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. నవంబర్ 6, 7 తేదీలలో రెండవ దఫా ఎన్యుమరేటర్ లకు, డేటా ఎంట్రీ బృందాలకు శిక్షణ నిర్వహించాలని అన్నారు. ఒక సూపర్ వైజర్ పరిధిలో కనీసం 3గురు డేటా ఎంట్రీ ఆపరేటర్ లు నియమించాలని , అవసరమైన పక్షంలో స్థానికంగా ఉన్నవారిని ఎంపిక చేసుకోవాలని ఆదనపు కలెక్టర్ అన్నారు. ఖమ్మం జిల్లాలో ఉన్న సరిహద్దు మండలాల పరిధిలో చెక్ పోస్టుల వద్ద అధికా రులకు డ్యూటీలు కేటాయించాలని అన్నారు. జిల్లాలో 5 మండలాల పరిధిలో ఉన్న 9 పత్తి కొనుగోలు కేంద్రాలను సంబంధిత తహసిల్దార్ లు సందర్శించి రిపోర్ట్ అందించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు జిల్లా వ్యాప్తంగా పూర్తి స్థాయిలో ఓపెన్ చేయాలని అన్నారు. కోనుగోలు కేంద్రాలలో అవసరమైన పరికరాలు ఉండేలా జిల్లా



మార్కెటింగ్ అధికారితో సమన్వయం చేసుకోవాలని సూచించారు. గన్ని సంచుల లభ్యత పరిశీలించి అవసరమైన గన్ని సంచులు ఆర్డర్ పెట్టాలని అన్నారు. ధాన్యం కొనుగోలు, ఎన్యుమరేషన్ లో ప్రజలకు ఏదైనా ఇబ్బందులు ఉంటే 1077 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని, దీనిపై విస్తృతంగా ప్రచారం కల్పించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో సమావేశంలో ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, సిపిఓ ఏ. శ్రీనివాస్, డి.ఈ.ఓ. సోమశేఖర శర్మ, డి.ఆర్.ఓ. రాజేశ్వరి, ఆర్డీఓ లు, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, నియోజకవర్గ ఇన్చార్జి అధికారులు, మునిసిపల్ కమిషనర్ లు, ఎంపీఓలు, ఎం.ఎస్.ఓ. లు, సంబంధిత శాఖల అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, పాల్గొన్నారు.

# మహా రాష్ట్రకు శివాజీ... తెలంగాణకు పాపన్న గౌడ్...





**ఎమ్మెల్యే రాగమయి దయానంద్**

**సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ**

**హాజరైన ఎమ్మెల్యే రాగమయి, సినీ నటుడు సుమన్**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్** :మహారాష్ట్రానికి శివాజీ మహారాజ్ ఎలాగో తెలుగు రాష్ట్రాలకు సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ అలాగేనని ఎమ్మెల్యే రాగమయి అన్నారు. సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవాన్ని వి ఎం బంజర్ గౌడ సోదరులు ఘనంగా నిర్వహించారు. పెనుబల్లి మండలం విఎం బంజర్ గ్రామం లో బహుజన చక్రవర్తి గోల్కొండ కోటను ఏలిన తొలి బహుజన వీరుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమానికి సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, ప్రముఖ సినీ నటులు సుమన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి ఖమ్మం జిల్లా నుండి ఇతర జిల్లాల నుండి గౌడ సోదరులు భారీగా పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వేముల నరసింహారావు అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న పోరాట ఘన చరిత్ర గురించి ప్రజలకు వివరించారు. సర్వాయి పాపన్న గౌడ చరిత్రను నేటి తరానికి, రాబోవు తరాలకు తెలిసే విధంగా అందరం చొరవ చూపాలని అన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆమె ఆకాంక్షించారు. సినీ నటుడు సుమన్ తన అభిమాన నటుడని ఎమ్మెల్యే రాగమయి తెలిపారు. సుమన్ సేవా కార్యక్రమాలు, వారి నటన గొప్పతనాన్ని ఎమ్మెల్యే రాగమయి కోనియాడారు.



సత్తుపల్లి నియోజకవర్గంలోని గౌడ సోదర కుటుంబాలకు నిత్యం అందుబాటులో ఉంటామని, వారి సమస్యల పరిష్కారం కోసం అన్ని విధాల సహకరిస్తామని ఆమె అన్నారు. త్వరలో మరికొన్ని కాటమయ్య రక్షణ కిట్లు గౌడ సోదరులకు అందిస్తామని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌడ కుటుంబాలకు అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగం నీరజ, సత్తుపల్లి చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి,రాష్ట్ర, జిల్లా, పెనుబల్లి గౌడ సంఘం అధ్యక్షులు, గౌడ సంఘం కమిటీ సభ్యులు, విగ్రహ కమిటీ సభ్యులు, విగ్రహ దాతలు, గౌడ కుటుంబ సోదరులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆలయాలకు కార్తీక శోభ





**ఖమ్మం సూర్య బ్యూరో** : కార్తీక మాసం సందర్భంగా వైరా మండల కేంద్రంలో శివాలయాలకు కార్తీక శోభ చేకూరింది నెల అంతా భక్తులు ప్రతి సోమవారం ఆలయాలను సందర్శిస్తారు. భక్తుల రాకకు అనుగుణంగా వైరా పాత శివాలయంలో శ్రీ హరి హర సుత అయ్యప్ప క్షేత్రం లో అనుగుణంగా ఆకాశ దీపం కార్తీక దీపోత్సవం తదితర ప్రత్యేక పూజల కు అభిషేకాలకు ఏర్పాట్లు చేశారు. తెల్లవారుజామున 5 గంటల నుండి పాత శివాలయంలో శ్రీ హరిహర సుత అయ్యప్ప క్షేత్రంలో మహన్యాస పూర్వక రుద్రాభిషేకములు ఆకాశ దీపారాధన నిర్వహించారు కార్తీక మాసం మొదటి రోజున దేవాలయాల్లో భక్తుల శివనామస్మరణతో ఆలయాలు మారుమోగాయి అనంతరం భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు శివాలయం ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ వేదమూర్తులు శ్రీ కేతముక్కల సురేష్ కుమార్ శాస్త్రి ఆధ్వర్యంలో భక్తుల గోత్రనామాలతో అభిషేకం నిర్వహించారు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదములు అందించారు.

# ఆదరకండి...బెదరకండి... సమస్యలు ఉంటే చెప్పండి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

**ఆకస్మికంగా గిరిజన మహిళా డిగ్రీ కళాశాలను సందర్శన**





**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)-** విద్యార్థినులు ఎవరికీ ఆదరకుండా... బెదరకుండా.. సమస్యలు ఉంటే తనతో చెప్పాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శనివారం ఆయన కొత్తగూడెం నెహ్రూనగర్ లోని గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన గురుకుల వసతి గృహంలో సౌకర్యాలు సమస్యలను విద్యార్థినీలను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నారా...? లేదా...? అని ఆరా తీశారు. నిబంధనల ప్రకారం విద్యార్థులకు దించాల్సిన ఆహారం, విద్యా సామాగ్రి ఇతర సౌకర్యాల గురించి అక్కడ విద్యార్థులను అడిగి తెలుసుకుంటూ వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కళాశాల ప్రిన్సిపల్ అనురాధను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థినిలకు కావలసిన మెరుగైన వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు. రాబోయే న్యాక్ (ఎన్ఏఏసి) అక్రిడేషన్ కోసం, విద్యార్థులు ఉన్నత భవిష్యత్తు ప్రణాళికలు ఏ విధంగా నిర్మించుకోవాలని విద్యార్థులకు, సిబ్బందికి సూచనలు చేశారు. విద్యార్థినులు సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్నారు. బాగా చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మల కృషి తోనే పామాయిల్ ధర పెరుగుదల

**విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే జారే..**





**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్)** – తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, చేనేత, పట్టుపరిశ్రమల శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు కృషి వల్లే పామాయిల్ ధర పెరుగుదల సాధ్యమైనదని అశ్వారావుపేట నియోజకవర్గ శాసన సభ్యులు జారే ఆదినారాయణ అన్నారు శనివారం అప్పారావు పేట పామాయిల్ ఫ్యాక్టరీ లో రాష్ట్ర పామాయిల్ రైతుల సంఘం అధ్యక్షులు ఆలపాటి ప్రసాద్ అధ్యక్షతన పామాయిల్ రైతుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ పామాయిల్ రైతుల శ్రేయస్సు కోసం ఇటీవల రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మలేషియాలో పర్యటించి పామాయిల్ పంట అధిక దిగుబడి కోసం, రైతులకు అధిక లాభాలు పొందే నేపథ్యంలో నూతన పంటల ఏర్పాటు కోసం తెలంగాణ రాష్ట్రాన్ని రైతుల ద్వారా సస్యశ్యామలం చేయటం కోసం మంత్రి తుమ్మల కృషి మరువలేనిదన్నారు. ఈ క్రమంలోనే అక్కడి వ్యవసాయానికి దీటుగా ఈ ప్రాంతంలో రైతులు పామ్ ఆయిల్ వ్యవసాయం చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. గత జూన్ నెలలో టన్ను రూ 12 వేలు ఉన్న పామాయిల్ ధర నేడు రూ 19160 లకు చేరిందన్నారు. ఈ దిశలోనే పామాయిల్ ధర పెరగడం కోసం పామాయిల్ ఫ్యాక్టరీ అధికారులు చేసిన కృషిని ఆయన అభినందించారు. రైతులందరూ కలిసికట్టుగా ఉండి నూతనంగా పామాయిల్ పంట వేసే రైతులకు అవగాహన కల్పించాలని ఆయన కోరారు. అనంతరం పామ్యాల్ ఫ్యాక్టరీ అధికారులు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. అంతేకాకుండా నిత్యం పామాయిల్ రైతుల శ్రేయస్సు కై కృషి చేస్తున్న పామాయిల్ ఫ్యాక్టరీ మేనేజర్ కళ్యాణ్ ను ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తదితర ప్రజాప్రతినిధులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, పామాయిల్ రైతు సంఘం నాయకులు దారా యుగంధర్, కోటగిరి సీతారామస్వామి, సొసైటీ చైర్మన్ ఎల్లిన రాఘవరావు, మాజీ ఎంపీపీ సోయం ప్రసాద్, మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కెవి సత్యనారాయణ, మండల కాంగ్రెస్ నాయకులు చిన్నశెట్టి యుగంధర్, పగడాల రాంబాబు, ఎర్ర గొర్ల రాధాకృష్ణ, యువజన నాయకుడు గోపి శాస్త్రి, మండల నాయకులు మన్నెం అప్పారావు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ గల విద్యార్థులను ఎల్లవేళలా ఆదుకుంటాం : డాక్టర్ కాపామురళీకృష్ణ





**వైరాసూర్యమేజర్ న్యూస్** : వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బీటెక్ స్టూడెంట్ గద్దె ఉషారాణికి చావా హారిక గద్దె నీరజ సహకారంతో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు చింతలపూడి వెంకటేశ్వర రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సాయిబాబా మందిరంలో శనివారం ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపామురళీ కృష్ణ చేతుల మీదుగా లాప్టాప్ ను అందించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రతిభ కలిగిన విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తుందని ఆర్థిక చేయూతనిస్తుందని తెలిపారు కష్టపడి ఇష్టంగా చదువుకుంటే ఎంతటి గమ్యాన్ని సాధించవచ్చునని లక్ష్యం ముందు అన్ని సమస్యలను అధిగమించవచ్చు అని ఆయన అభిప్రాయపడ్డారు ప్రభుత్వ విద్యాలయాల్లో చదివి అత్యుత్తమ మార్కుల సంపాదించిన ప్రతి విద్యార్థికి తమ క్లబ్ చేయూతనందిస్తుందని విద్యార్థులు చిన్నతనం నుండే మంచిగా చదువుకొని మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన సూచించారు అంతేకాకుండా ప్రయోజకులైన తరువాత సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు సాయం చేసి ఆదుకున్నప్పుడే మానవ జన్మకు సార్ధకత ఉంటుందని అన్నారు ప్రతి ఒక్కరూ సేవా మార్గంలో నడిచి సమాజంలో సేవలు అందించాలని సూచించారు లయన్స్ క్లబ్ ద్వారా లాప్టాప్ అందించిన తన అత్తయ్య ప్రోత్సాహంతో మంచి పర్సంటేజ్ తో బీటెక్ పూర్తి చేస్తానని గద్దె ఉషారాణి తెలిపారు అనంతరం ఆర్ ఎల్ ఎల్ ఐ ద్వారా శిక్షణ పొంది సర్టిఫికెట్ అందుకున్న చింతోజు నాగేశ్వరరావును క్లబ్బు సభ్యులందరూ అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిఎస్టి కోఆర్డినేటర్ ఉండ్రు శ్యాంబాబు జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ లగడపాటి ప్రభాకర్ రావు లయన్స్ క్లబ్ సెక్రటరీ అబ్బూరి రమేష్ మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు గద్దె నీరజ మాదినేని దుర్గాప్రసాద్ కొల్లా రాంబాబు కట్ల సురేష్ ఏపూరి రాజారావు చెరుకూరు శ్రీనివాసరావు పిచ్చిరెడ్డి సాయిబాబా మందిర్ చైర్మన్ పొడపాటి నాగేశ్వరరావు పాల్గొన్నారు

# హైకోర్టు ఉత్తర్వులను అమలు పరచాలి

## – ఎస్టీఓకు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం వినతి.



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
కమ్యుటెడ్ వేల్యూ ఆఫ్ పెన్షన్ అమలు విషయంలో హైకోర్టుకు వెళ్ళి అనుకూల ఉత్తర్వులు పొందిన వారికి ట్రెజరీ అధికారులు మినహాయింపు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం విజ్ఞప్తి చేసింది. శనివారం స్థానిక ఎస్టీఓ ఎల్లయ్య ను కలసి కోర్టు ఉత్తర్వుల అమలు కొరకు వినతి పత్రాన్ని అందచేసారు. ఉద్యోగ విరమణ తరువాత పొందిన కమ్యుటేషన్ మొత్తాన్ని ఇప్పటివరకు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పెన్షనర్ రిటైరైన తరువాత 15 సంవత్సరాలు సమాన మొత్తాలలో ప్రభుత్వానికి తిరిగి చెల్లించే వారు పెరిగిన వడ్డీ రెట్ల ప్రకారం పెన్షనర్లు తిరిగి అధిక మొత్తంలో చెల్లించ వలసి వస్తుండటంతో హైకోర్టును ఆశ్రయించారు. వీరికి అనుకూలంగా కోర్టు 12 సంవత్సరాల 4నెలల వరకే కమ్యుటెడ్ వేల్యూ ఆప్ పెన్షన్ (సివిపి)మినహాయించాలని ఉత్తర్వులు ఇచ్చింది. ఖమ్మం జిల్లా నుండి 71మంది హైకోర్టు అనుకూల ఉత్తర్వులు పొందగా వీరిలో సత్తుపల్లి ప్రాంత పెన్షనర్లు 7గురు ఉన్నారు. వీరికి హైకోర్టు ఇచ్చిన సివిపి మినహాయింపును తక్షణమే అమలు పరచాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం సత్తుపల్లి యూనిట్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కేశవరెడ్డి, బద్రుద్దీన్ లతోపాటు ఏయస్.ప్రకాశరావు, సత్యనారాయణ, బొడేపుడి బాబు ,జయరాజు,వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



**ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్ :-**
ముదిగొండ మండలం వల్లభి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల మేలు కోరే ప్రభుత్వామని అన్నారు. రైతులకు సంబంధించి ఒక ప్రత్యేకమైన ఆలోచనతో ప్రభుత్వం ముందుకు వెళుతుందని అన్నారు..ఈ సన్న ధాన్యం రూ..500 బోనస్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ఇచ్చిన మాట ప్రకారం రైతులకు సంబంధించిన అన్ని వాగ్దానాలను తమ ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు.. ధాన్యం అమ్మిన తరువాత రెండు మూడు రోజుల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎలాంటి కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమ్మినేని రమేష్ బాబు, సొసైటీ చైర్మన్ తుపాకుల యలగోండ స్వామి, పసుపులేటి దేవేందర్,వల్లభి మాజీ యంపిటిసి భిచ్చాల భిక్షం, పుల్లారెడ్డి రాఘవ,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూడండి - డాక్టర్ మట్ట దయానంద్

## – ప్రాథమిక పాఠశాలను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆకస్మిక తనిఖీ.



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
వేంసూరు మండలం కే జీ మల్లెల,శంభునిగూడెం, గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాలను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయా నంద్ విజయ్ కుమార్ ఆకస్మికతనిఖీ చేసినారు.వారు విద్యార్థులతో మాట్లాడుతూ సౌకర్యాలు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకొని ఏదైనా సమస్య ఉంటే చెప్పాలని పిల్లలతో కాసేపు ముచ్చటించారు,మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేసి,విద్యార్థులకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు,గ్రామ నాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్ అండ్ బి అధికారుల తీరు పై ఎమ్మెల్యే అసహనం

## – ఆర్ అండ్ బి ఆఫీస్ లో ఆకస్మిక తనిఖీ
## – ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**
ఆర్ అండ్ బి శాఖ అధికారుల తీరుకి ఎమ్మెల్యే రాగమయి దయానంద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పెనుబల్లి మండలం వీఎం బంజర్ గ్రామంలోని ఆర్ అండ్ బి ఆఫీస్ ని శనివారం సత్తుపల్లి శాసన సభ్యులు మట్టా రాగామయి దయానంద్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆర్



అండ్ బి కార్యాలయంలో ఉద్యోగుల వివరాలు, రోజు వారి హాజరు వివరాలు రికార్డ్స్ పరిశీలించారు. కార్యాలయ అధికారులు హాజరు పై అసహనం వ్యక్తం చేశారు. అధికారులు, సిబ్బంది కార్య నిర్వహణపై వివరణ ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ను పరిశీలించారు.ఈ కార్యక్రమం లో పెనుబల్లి ఏ ఎం సి చైర్మన్ భాగం నీరజ, కాంగ్రెస్ నాయకులు చీకటి చిన్న నరసింహారావు, భుక్యా క్రిష్ణ వేణి, అలుగోజు చిన్న స్వామి, బొర్రా కోటేశ్వరరావు, పొట్లపల్లి వెంకటేశ్వరావు, మిట్టపల్లి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు వేదికలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఎన్యుమరేటర్ ట్రైనింగ్ సమావేశం



**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:-**
ముదిగొండ మండల కేంద్రంలో రైతువేదికలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు మండల స్టాటిస్కల్ ఆఫీసర్ ఏఎస్ఓ అధ్వర్యంలో ట్రైనింగ్ సమావేశం శనివారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆర్డీఓ గరిడే నరసింహారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నవంబరు ఆరు నుండి తలపెట్టినసర్వే చేసే విధివిధానాలపై పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దారు సునీత ఎలిజిబెత్, ఎంపీడీవో శ్రీధర్ స్వామి, ఎంపివో కిషోర్ వాల్మీకి, ఎంఈవో రమణయ్య, గ్రామ కార్యదర్శులు, ఉపాధ్యాయులు, అంగన్ వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## –డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు సూచించారు. మండలం లోని పైనం పల్లి సోసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం ను శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రైతుల ప్రయోజనాల కోసం ఏర్పాటు చేసిన కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని అన్నారు.దళారులను ఆశ్రయించకుండా కేంద్రాలలో విక్రయించి మద్దతు ధర తో పాటు బోనస్ ను పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఉసిరికాయల లక్ష్మయ్య,పాలకవర్గ సభ్యులు విజయభాస్కర్, భాస్కర్రెడ్డి,కుక్కల సామేల్, బాలాజీ, గండు శ్రీను, సీఈవో జగదీష్,రైతులు నల్లాని పుల్లయ్య, మారగాని యాదగిరి, గండారపు రవి,నాగయ్య, కోడె – రామనర్సయ్య,ఎర్ర కోటేశ్వరరావు,మౌలానా, కలకుంట వెంకటేశ్వర్లు: సిబ్బంది పాల్గొన్నారు..

# విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పొలం బాట

## –విద్యుత్ శాఖ పొలం బాట ను వినియోగించుకోవాలి
## –ఏఈ. కె.రామారావు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పొలం బాట ను రైతులు వినియెాగించుకోవాలని నేలకొండపల్లి ఏఈ కె.రామారావు సూచించారు.మండలం లోని కొత్తకొత్తూరు లో శనివారం పొలం బాట కార్యక్రమం ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈ కార్యక్రమం ద్వారా విద్యుత్ సమస్యల ను అనేకం పరిష్కారం అవుతాయని అన్నారు.రైతులకు నాణ్యమైన విద్యుత్ ను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.రైతులు మోటార్ల వద్ద కెపాసిటీ కలిగిన కెపాసిటర్స్ ను వాడాలని సూచించారు.ఈ సందర్భంగా రైతులు వివిధ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. వాటిని వెంటనే పరిష్కరించారు.వంగిన స్థంబాలను సరిచేయటం. విరిగిన లేదా ప్రమాదకరంగా ఉన్న స్థంబాలను మార్చటం, కిందకు వేలాడుతున్న తీగలను సరిచేయటం లాంటి సమస్యలను పరిష్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, సబ్ ఇంజనీర్ అబ్దుల్ కదిర్, లైన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి,బి.రామకృష్ణ, సతీష్,కే సతీష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆషా మెమోరియల్ రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ ఆవిష్కరణ

## – ఆవిష్కరించిన ఎమ్మెల్యే మట్ట దంపతులు.



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
ఆషా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 8-11-24 నాడు ప్రారంభం కాబో యే ఆషా మెమోరియల్ రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ ను సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆవిష్కరించినారు.ఈ కార్యక్రమం లో సత్తుపల్లి పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్,కౌన్సిలర్స్,కాంగ్రెస్ నాయకులు, ఆషా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు, టోర్నమెంట్ నిర్వాహకులు, మట్టా యువసేన పాల్గొన్నారు..

# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం....

### -నాయకులకు, కార్యకర్తలకు అండగా రామన్న.....



**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-** ఇటీవల ప్రొద్దుటూరు గ్రామంలో జరిగిన బీ ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య అరెస్ట్ విషయమై బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆ ర్ శనివారం రోజు పెంట్యాల పుల్లయ్య అల్లుడు అయినటువంటి గుర్రం రమేష్ కి ఫోన్ చేసి వివరాలు ఆరా తీశారు, కేసు ఏ సెక్షన్ల కింద బుక్ చేశారు అలాగే అరెస్టు తర్వాత జరిగిన సంఘటనల గురించి రమేష్ తో క్షుణ్ణంగా చర్చించారు. పుల్లయ్య సతీమణి పెంట్యాల భారతమ్మ ఆంగ్య పరిస్థితి వివరాలు అడిగి తెలుసుకున్నారు. భారతమ్మ ని ధైర్యంగా ఉండాలని సూచించారు.అలాగే బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దని మన పార్టీ అధికారంలోకి వచ్చాక తప్పు చేసిన వారికి మనల్ని ఇబ్బంది పెట్టిన వారికి వడ్డీతో సహా తిరిగి చెల్లిద్దామని చెప్పారు అన్నారు.బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు కార్యకర్తలకు అందుబాటులో ఉంటుందని గుర్రం రమేష్ కి కేటీఆర్ భరోసా ఇచ్చారు. ఖమ్మం వచ్చినప్పుడు తప్పకుండా ప్రొద్దుటూరు గ్రామం వస్తానని పెంటా ్యల పుల్లయ్య ని కలుస్తానని,కార్యకర్తల అందరితో మాట్లాడతానని హామీ ఇచ్చారు.

# నిబద్ధత... నిజాయితీ కలిగిన కార్యకర్తను కోల్పోయాం

### - సుజాత మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు
### - తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి పొంగులేటి



**ఖమం:సూర్య మేజర్ న్యూస్:-** నిబద్ధత... నిజాయితీ కలిగిన చురుకైన కార్యకర్తను కాంగ్రెస్ పార్టీ కోల్పోయిందని సుజాత మృతి తమ పార్టీకి తీరని లోటని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం నగరంలోని వైయస్సార్ నగర్ కాలనీకి చెందిన చింతల సుజాత శనివారం ఉదయం అదే ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందింది. మృతి విషయం తెలుసుకున్న మంత్రి పొంగులేటి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ప్రకటన విడుదల చేశారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో చురుగ్గా పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయంలో కీలకపాత్ర పోషించిందని గుర్తు చేశారు సుజాత ఆత్మకు శాంతి చేకూరాలని దేవున్ని ప్రార్థించారు. మృతదేహాన్ని నివాళులు అర్పించిన దయాకర్ రెడ్డి....సుజాత మృతి విషయం తెలుసుకున్న మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆమె అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

# పొలంబాట కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు బిజీ బిజీ



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ నవంబర్ 2 :** విద్యుత్ శాఖ అధికారుల ఆదేశానుసారం శనివారం మండల పరిధిలోని పుల్లయ్య బంజర, తూర్పు లోకారం పడమర లోకారం గ్రావాలలోని వ్యవసాయ వినియోగ దారులతో పొలంబాట కార్యక్రమము నిర్వహించటం జరిగినది మోటర్లకు కెపాసిటర్ల వినియోగం వలన కలుగు ప్రయోజనములపై వారికి అవగాహన కల్పించటం జరిగినది అందులో భాగంగా విద్యుత్ ప్రమాదముల పై వారికి అవగాహన కల్పించి వారి వ్యవసాయ మోటర్ల విద్యుత్ సరఫరాలోన ఏవైన అవాంతరాయలు తలెత్తినచో స్వంతగా చేసుకోకుండా విద్యుత్ సిబ్బంది ద్వారా మాత్రమే ఈ కార్యక్రమంలో కల్లూరు విద్యుత్ శాఖ సహాయ ఇంజనీర్ మరియు సిబ్బంది పాల్గొనటం జరిగింది.

# మహా రాష్ట్ర కు శివాజీ... తెలంగాణకు పాపన్న గౌడ్...

### - ఎమ్మెల్యే రాగమయి దయానంద్
### - సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ
### - హాజరైన ఎమ్మెల్యే రాగమయి, సినీ నటుడు సుమన్





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్..**
మహారాష్ట్రానికి శివాజీ మహారాజ్ ఎలాగో తెలుగు రాష్ట్రాలకు సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ అలాగేనని ఎమ్మెల్యే రాగమయి అన్నారు. సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవాన్ని వి ఎం బంజర్ గౌడ సోదరులు ఘనంగా నిర్వహించారు. పెనుబల్లి మండలం విఎం బంజర్ గ్రామం లో బహుజన చక్రవర్తి గోల్కొండ కోటను ఏలిన తొలి బహుజన వీరుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమానికి సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, ప్రముఖ సినీ నటులు సుమన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి ఖమ్మం జిల్లా నుండి ఇతర జిల్లాల నుండి గౌడ సోదరులు భారీగా పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వేముల నరసింహారావు అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న పోరాట ఘన చరిత్ర గురించి ప్రజలకు వివరించారు. సర్వాయి పాపన్న గౌడ చరిత్రను నేటి తరానికి, రాబోవు తరాలకు తెలిసే విధంగా అందరం చొరవ చూపాలని అన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆమె ఆకాంక్షించారు. సినీ నటుడు సుమన్ తన అభిమాన నటుడని ఎమ్మెల్యే రాగమయి తెలిపారు. సుమన్ సేవా కార్యక్రమాలు, వారి నటన గొప్పతనాన్ని ఎమ్మెల్యే రాగమయి కోనియాడారు. సత్తుపల్లి నియోజకవర్గంలోని గౌడ సోదర కుటుంబాలకు నిత్యం అందుబాటులో ఉంటామని, వారి సమస్యల పరిష్కారం కోసం అన్ని విధాల సహకరిస్తామని ఆమె అన్నారు. త్వరలో మరికొన్ని కాటమయ్య రక్షణ కిట్లు గౌడ సోదరులకు అందిస్తామని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌడ కుటుంబాలకు అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగం నీరజ, సత్తుపల్లి చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి,రాష్ట్ర, జిల్లా, పెనుబల్లి గౌడ సంఘం అధ్యక్షులు, గౌడ సంఘం కమిటీ సభ్యులు, విగ్రహ కమిటీ సభ్యులు, విగ్రహ దాతలు, గౌడ కుటుంబ సోదరులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మార్చి 2025 నాటికి నరేగా క్రింద మంజూరు చేసిన పనులు పూర్తి చేయాలి....

### -రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)
### -పొలం బాటలు క్రింద అవసరమైన రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలి
### -నరేగా పనులు, ఇందిరా మహిళా శక్తి, రోడ్డు నిర్మాణ పనులు మొదలగు అంశాల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి







**ఖమ్మం (సూర్య బ్యూరో):**
మార్చి 2025 నాటికి నరేగా క్రింద మంజూరు చేసిన పనులు పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు.శనివారం మంత్రి, హైదరాబాద్ లోని సచివాలయం నుంచి నరేగా పనులు, ఇందిరా మహిళా శక్తి, రోడ్డు నిర్మాణ పనులు పై రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గ్రామీణ ఉపాధి హామీ పనుల క్రింద మంజూరైన పనులు గ్రామాలలో త్వరగా పూర్తయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామాలలో రోడ్ల నిర్మాణం, ఇంకుడు గుంతల నిర్మాణం, మౌలిక వసతుల కల్పన కోసం మంజూరు చేసిన నిధులను మార్చి, 2025 లోపు ఖర్చు చేయాలని మంత్రి అన్నారు. మహిళలు ఆర్థికంగా స్థిరపడేందుకు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను అందిస్తూ 17 రకాల వ్యాపార యూనిట్ల ఏర్పాటులో అవసరమైన సహాయ, సహకారాలు అందజేస్తున్నామని తెలిపారు. గ్రామాలలో ప్రతి ఇంటిలో టాయిలెట్ ఉండే విధంగా చూడాలని, నూతనంగా నిర్మాణం అవుతున్న ఇండ్లను గుర్తించి అక్కడ స్వచ్ఛ భారత్ మిషన్ క్రింద టాయిలెట్లు నిర్మించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. గ్రామాలలో అవసరమైన చోట సామూహిక



టాయిలెట్ల నిర్మాణం చేపట్టాలని అన్నారు. రాబోయే 4 నెలలో చేపట్టే పనులకు పక్కా ప్రణాళిక తయారు చేయాలని సూచించారు. గ్రామాలలో అవసరమైన చోట చిన్న, చిన్న చెక్ డ్యాం నిర్మించాలని, మనం చేసే పనులు నలుగురికి ఉపయోగపడాలని అన్నా రు. ప్రజలను భాగస్వామ్యం చేస్తూ పనులు చేపట్టాలని, గ్రామ సభలను ఏర్పాటు చేసి అభివృద్ధి పనుల ప్రాధాన్యత క్రమంలో నిర్దేశించుకుని చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. గ్రామంలో వ్యవసాయ పొలాలకు అవసరమైన రోడ్డు నిర్మాణ పనులను పొలం బాటలు కార్యక్రమం కింద చేపట్టాలని, అవసరమైన మొక్కలు నర్సరీలో పెంచాలని అన్నారు. ఈ వీడియో సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, అడిషనల్ డిఆర్డీవో శిరీష, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో మహిళ సంఘాలు

తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-





ఓ వైపు కుటుంబ బాధ్యతలు చూస్తూనే మరో వైపు మహిళలు వ్యాపారాల్లో రాణిస్తున్నారు. మహిళ సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు బాధ్యతలు అప్పగించింది. మండల వ్యాప్తంగా ఐకేపీ ఆధ్వర్యంలో రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తూ లాభాల బాట పడుతున్నారు.తమకు సాధ్యం కానిది లేదనే రీతిలో ముందుకు సాగుతున్నారు. ప్రస్తుతం వానాకాలం సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోలు కేంద్రాలు శనివారం రైతులను సమన్వయం చేసుకు ంటూ సేకరించిన ధాన్యాన్ని మిల్లులకు సకాలంలో రవాణా చేశారు. అన్నదాతల డబ్బులు ఎప్పటికప్పుడు వారి ఖాతాల్లో జమ చేస్తున్నారు .తిరమలాయపాలెం మండల కేంద్రంలోని ఐకేపీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్ తో కలిసి డివిజన్, వ్యవసాయ శాఖ అధికారి సరిత మండల , వ్యవసాయ శాఖ అధికారి సీతారామరెడ్డి మరియు ఏపిఎం అలివేలు మంగ శనివారం పాతర్లపాడు మరియు దమ్మాయిగూడెం గ్రామాలలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పర్యాటకశాఖ జిల్లా అధికారి సుమన్ చక్రవర్తి పాల్గొన్నారు మం డలంలోని 9 కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 8 కొనుగోలు కేంద్రాల్లో సన్న ఓట్లు మాత్రమే కొనుగోలు చేస్తారు అని పాతర్లపాడు లోని ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం వద్ద లావు రకం మరియు సన్నరకం కొనుగోలు చేస్తారని ధాన్యంను క్వింటాలుకు లావు రకముకు రూ 2,300 మరియు సన్న రకముకు 2,320 చొప్పున ప్రభుత్వంవారు (కనీస మద్దతు ధరకు) కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. రైతులు వారి పంటకు కనీస మద్దతు ధర పొందాలంటే, పంట కోసిన తర్వాత, సేకరించుటకు ముందు, ధాన్యమును శుభ్రం చేసి ఆరబెట్టాలని మరియు ధాన్యం యొక్క నాణ్యత ప్రమాణాలపై మరియు ప్రభుత్వం రైతులకు అవగాహన కల్పించరు ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ జిల్లా అధికారి సుమన్ చక్రవర్తి వ్యవసాయ శాఖ డివిజన్ అధికారి సరిత మండల వ్యవసాయ శాఖ అధికారి సీతారామరెడ్డి ఏపీఎం అలివేలుమంగ సీసీ బండ్ల నాగేష్ ముద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్ గ్రామ సమైక్య వివోఏలో తదితరులు పాల్గొన్నారు

# జిల్లా మండల రైతులు కెపాసిటర్లు బిగించుకోవాలి..డిఈ

## -పోలంబాటలో విద్యుత్..డీఈ రామారావు

సింగరేణి సూర్య మేజర్ న్యూస్



సింగరేణి(కారేపల్లి నవంబర్02) జిల్లా మండల రైతులు తప్పని సరిగా వ్యవసాయ మోటర్లకు కెపాసిటర్లు బిగించుకోవాలని విద్యుత్ శాఖ డీఈ రామారావు సూచించారు. శనివారం విద్యుత్ అధికారులుకారేపల్లి మండలం రామలింగాలపల్లిలో పోలంబాట కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా డీఈ రామారావు మాట్లాడుతూ ఈనెల 17వరకు పోలంబాట కార్యక్రమాన్ని నిర్వహించి రైతులను చ్కెతన్యం చేయటం జరుగుతుందన్నారు. కెపాసిటర్లు బిగించుకోవటం ద్వారా విద్యుత్ హెచ్చు, తగ్గుల వలన మోటర్లు కాలిపోకుండా కాపాడుకోవచ్చున్నారు. టాన్స్‌పార్మర్లపై అధిక లోడ్ పడి కాలిపోతున్నాయని దానికి కారణాలను డీఈ వివరించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ అనందకుమార్, ఏఈ సుధాకర్‌రెడ్డి, రైతులు ఎస్‌కె.సైదులు, వడ్డె వెంకటేశ్వర్లు, కొత్తపల్లి లక్ష్మయ్య, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# తేమ శాతంతో సంబంధం లేకుండా పత్తిని కొనుగోలు చేయాలి:

## -తెలంగాణ రైతు సంఘం డిమాండ్...

కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...



తేమశాతం తో సంబంధం లేకుండా పత్తి కొనుగోలు చేసి ప్రతి క్వింటా పత్తి కి గిట్టుబాటు ధరను రైతులకు అందించాలని తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు తోటకూరి రాజు, బిక్కసాని గంగాధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని పద్మా రెడ్డి భవనంలో జరిగిన తెలంగాణ రైతు సంఘం సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా ఈ వర్షాకాలం అధిక వర్షాలు కురవడంతో పత్తి పంట ఎకరానికి 5 క్వింటాళ్ల కూడా దిగుబడి రాలేదని, గతంతో పోల్చుకుంటే చాలా దిగుబడి తగ్గిందని దీంతో రైతులకు పెట్టుబడులు కూడా సరిగ్గా రాక, అప్పుల పాలవుతున్నారని, అలానే కౌలు రైతుల పరిస్థితి మాత్రం ఆగమ్యాగోచరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా ప్రారంభించిన సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో తేమశాతం పేరుతో రైతులు తీసుకువచ్చిన పత్తిని తిరిగి వెనక్కి పంపుతున్నారని, లేని పక్షంలో గత్యంతరం లేక రైతులను ఒక క్వింటాళ్లకు రూ.5వేల కంటే తక్కువ ధరకే కొనుగోలు చేసి రైతులను ఆర్థికంగా దివాళా తీపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే స్వయాన వ్యవసాయ శాఖ మంత్రి ఉన్న జిల్లాలోని పత్తి రైతుల పరిస్థితి ఇలా ఉంటే రాష్ట్ర వ్యాప్తంగా పత్తి రైతుల పరిస్థితి ఎలా ఉందో ఊహించవచ్చని అన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సీసీఐ కొనుగోలు కొనుగోలను పరిశీలించి, రైతుల పంటను తేమ శాతం తో సంబంధం లేకుండా పత్తి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు .అలాగే గ్రామాలలో ప్రవేట్ వ్యాపారుల వచ్చి రైతుల దగ్గర తక్కువ ధరకు పత్తిని కొనుగోలు చేసి రైతులను దగ్గర దోపిడీ చేస్తున్నారని,పండగ అవసరాల దృష్టిలో రైతులు ప్రైవేటు వ్యక్తులకు తక్కువ రేటుకు పత్తిని అమ్ముకుంటున్నారని, ఈ సందర్భంలో ప్రవేట్ వ్యాపారులు రైతులను పత్తి కొనుగోలు చేసే కాటాలలో తేడాలను సృష్టించి, రైతులను తీవ్రమైన మోసం చేస్తున్నారని, దీంతో రైతులకు తీవ్రమైన నష్టం జరుగుతుందని, గ్రామాలలో తిరిగి పత్తి కొనుగోలు చేసే ప్రైవేట్ వ్యాపారాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలలో పత్తి పంట ను తేమ శాతం తో సంబంధం లేకుండా పత్తిని పంటను కొనుగోలు చేస్తున్నారని, మన జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా కూడా ఆ జిల్లాల మాదిరే సీసీఐ కొనుగోలు కేద్రాలలో తేమ శాతంతో సంబంధం లేకుండా మార్కెట్ కు తీసుకువచ్చిన పత్తిని కొనుగోలు చేసి, రైతుకు గిట్టుబాటు ధర కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కోసం సర్కారు సన్నాహాలు

తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-





తెలంగాణలో సర్కార్ ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న సమగ్ర ఇంట ింటి కుటుంబ సర్వే కోసం ప్రభుత్వ యంత్రాంగం సన్నాహాలు చేస్తోంది. ఇందులో భాగంగా 3 రోజులపాటు ఇళ్ల గుర్తింపు కార్యక్రమాన్ని చేపట్టారు. సర్వేలో పాల్గొనే ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లకు శిక్షణ కార్యక్రమాన్ని దమ్మాయిగూడెంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డిఆర్డిఏ ఎడిషనల్ పీడీ ఎండి నూయీరుద్దిన్ దిశ నిర్దేశం చేశారు . ఈనెల 8 నుంచి సర్వే ప్రారంభమవుతుందన్న దృష్ట్యా ప్రజలంతా విశ్వసనీయ సమాచారం ఇవ్వాలని సూచించారు.

ఎన్యుమారేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి సరైన వివరాలు తీసుకోవాలని డిఆర్డిఏ ఎడిషనల్ పీడీ ఎండి నూయీరుద్దిన్ సూచించారు. కుటుంబ సామాజిక, ఆర్థిక, ఉపా ధి, విద్య, కుల సర్వేను పక్కాగా నిర్వహించాలని సూచించారు. 150 కుటుంబాలకు ఒక ఎన్యూమరేటర్ సర్వే చేయాలని స్పష్టంచేశారు. గడప గడపకు తిరుగుతూ ఇంటింటి సర్వే స్టిక్కర్లను తలుపులకు అతిక ించాలి, కచ్చితత్వంతో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే సమగ్రంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. సర్వేలో వివిధ వర్గాల ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితులను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తగా నమోదు చేయాలని సూచించారు. సర్వేను పకడ్బందీగా చేపట్టేందుకు ప్రతి 10 మంది ఎన్యుమరేటర్లకు ఒక్కో సూపర్ వైజర్‌ను నియమించామని వెల్లడించారు. సమగ్ర సర్వే ద్వారా ప్రభుత్వ పథకాలు చిట్టచివరి పేదవారికి చేరేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. సర్వే వివరాలు నిక్కచ్చిగా నమోదు చేసేందుకు వీలుగా క్షేత్ర స్థాయిలో సర్వే చేపట్టే ముందు ప్రతి ఎన్యూమరేటర్ జిరాక్స్ సర్వే పత్రాలతో ప్రాక్టీసు చేసేలా చూడాలని అప్పుడే వారికి పూర్తి అవగాహన వస్తుందని సూచించారుప్రతి ఒక్కరు సహకరించాలి: ఈనెల 8 నుండి జరగనున్న సమగ్ర కుల గణనలో రాష్ట్ర ప్రజలందరూ భాగసా ్వములు కావాలని ఎంపీడీవో షేక్ షీలార్ సాహెబ్ అన్నారు భవిష్యత్తులో అన్ని పథకాలకు ఈ సర్వే ఒక మెగా హెల్త్ చెకప్‌లా ఉపయోగ పడుతుందన్నారు. సమగ్ర కుల గణనకు సహకరించాలంటూ ఈ సర్వేను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని తెలిపారు. సమాచార సేకరణ, డేటా ఎంట్రీ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో. షేక్ షీలార్ సాహెబ్. ఎమ్మార్వో పివి రామకృష్ణ. ఎంపీ ఓ సూర్యనారాయణ. ఎంఈఓ . మండలంలోని పంచాయతీ కార్యదర్శులు. ప్రాథమిక పాఠశాల టీచర్లు. అంగన్వాడీ టీచర్లు.పాల్గొన్నారు

# గోపాల మిత్ర ఉచిత పశు వైద్య శిబిరం విజయవంతం

కల్లూరు సూర్య మేజర్ న్యూస్ నవంబర్ 2 :




పశుసంవర్ధక శాఖ పశుగణాభివృద్ధి సంస్థ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరం మండల పరిది యర్రబోయినపల్లి గ్రామంలో నిర్వహించడం జరిగింది అందులో బాగంగా గర్భకోష వ్యాధి చికిత్స చేసిన పశువులు 32 నట్టల నివారణ మందు వాటికి త్రాగించిన దుడలు 26 ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారిణి కె మమత రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ లింగ నిర్ధారణ వీర్య నాలికలు( ఆడ దూడలు పుట్టుక) రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ లింగ నిర్ధారణ వీర్య నాలికలు 90% చూడు నిలుస్తాయి ఈ లింగ నిర్ధారణ వీర్య నాలికలు 675 దానికి తెలంగాణ రాష్ట్ర సర్కార్ సబ్సిడీ 425 సర్కారే భరిస్తుందని రైతు వాటా కింద 250 రూపాయలు చెల్లిస్తే ఆడదూడలు పుట్టే వీర్య నాలికలు మీకు అందు బాటులో ఉన్న పశు వైద్యశాలలో కానీ మీ గ్రామంలో ఉన్న గోపాలమిత్రులచే ఆ ఆడదూడలు పుట్టే మేలైన వీర్య నాలికలను వినియోగించుకోవాలని రైతులకు ఆమె సూచించారు మండలంలోని లింగ నిర్ధారణ వీర్య నాలికలను చేసిన దూడలు 15 పుట్టిన ఈ కార్యక్రమంలోని వి ఎల్ వో శ్రీనివాసరావు గోపాలమిత్ర సూపర్వైజర్ టి వెంకటేశ్వర్లు ఎన్ కోటేశ్వరరావు ఖమ్మంపాటి అప్పారావు కందిమళ్ళ విజయ భాస్కర్ రావు కృష్ణ ప్రసాద్ శివకృష్ణ రమేష్ రైతులు గ్రామం ప్రజలు అధిక సంఖ్యలోపాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

### - ధాన్యం నిల్వకు అవసరమైన ఇంటర్మీడియట్ గోడౌన్ లను గుర్తించాలి

### -ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి





**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)-** జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన హైదరాబాద్ లోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సచివాలయం నుంచి ధాన్యం కొనుగోలు పై రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ధాన్యం కొను గోలు పై తీసుకోవాల్సిన చర్యల గురించి పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డి.ఎస్.చౌహాన్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తం మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ చాలా ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న సమస్య రాకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని అన్నారు. సన్నరకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ కు రూ 500 ల బోనస్ ఇస్తున్న ట్లు తెలిపారు. జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళికల ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్, ఇతర సామాగ్రిని యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని అన్నారు. దొడ్డురకం, సన్న రకం ధాన్యాలను విడివిడిగా భద్రపరచాలని అన్నారు. తాలు పేరుతో కోతలు పెట్టొద్దని, కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన తర్వాత కొనుగోలు చేయాలని అన్నారు. రైతుకు ఎటువంటి నష్టం రావడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని, దాని వల్ల కొనుగోలు ప్రక్రియ సులభం అవుతుందని సూచించారు. జిల్లాలోని రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపు కోసం బ్యాంకు గ్యారంటీ తప్పనిసరి చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని, వీటిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లతో సమావేశాలు నిర్వహించాలని, జీఓపై చర్చించాలని, రైస్ మిల్లర్లతో బ్యాంక్ గ్యారంటీ సమర్పిస్తామని అండర్ టేకింగ్ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయవచ్చని అన్నారు. రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించని పక్షంలో జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం భద్రపరిచేందుకు అవసరమైన మేరకు ఇంటర్మీడియట్ గోడౌన్లను సన్నద్ధం చేయాలని తెలిపారు. ప్రతి జిల్లాలో ధాన్యం కొనుగోలు ఫోన్ నెంబర్ తో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 48 గంటల్లో చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా సరిహద్దు వద్ద పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వరి ధాన్యం అమ్మిన రైతుల బ్యాంకు ఖాతాల్లో రెండు రోజుల్లో డబ్బులు జమ అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులు ధాన్యం అమ్మిన డబ్బులు వారి ఖాతాలో జమ అయ్యేందుకు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ నకలు కొనుగోలు కేంద్రాల్లోనే అందజేస్తే రెండు రోజుల్లోనే వారి అకౌంట్లో నిధులు జమ చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ధాన్యానికి ప్రకటించిన మద్దతు ధర పొందేందుకు రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఐడిఓసి కార్యాలయం నుండి కలెక్టర్ తో పాటు సిపిఓ సంజీవరావు, పౌర సరఫరాల అధికారి త్రినాధ్ బాబు , డిఎం నరేందర్, డీసీవో ఖుర్షిద్ తదితరులు పాల్గొన్నారు.

---

# సింగరేణి సీ హెచ్ పీ ల సామర్థ్యం 100 మిలియన్ టన్నులకు పెంచాలి

### -ఏడాదిలోగా మరో మూడు సి హెచ్ పీ ల ప్రారంభం

### -కంపెనీ మెషనరీతో 2 లక్షలకు క్యూబిక్ మీటర్ల ఓబి తొలగించాలి

### -కంపెనీ వ్యాప్త సి హెచ్ పీ ల, భారీ యంత్రాల సమీక్షలలో సింగరేణి సీఎండీ




**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)-** బొగ్గు రవాణాలో కీలక పాత్ర పోషిస్తున్న కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్లు(సి హెచ్ పి) మరింత సమర్థంగా పనిచేయాలని, ప్రస్తుత 80 మిలియన్ టన్నుల బొగ్గు రవాణా సామర్థ్యాన్ని 100 మిలియన్ టన్నులకు చేరే దిశగా కృషి జరపాలని సింగరేణి సీఎం డి ఎన్ .బలరాం ఆదేశించారు. శనివారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో జరిగిన సీ హెచ్ పీ లు, భారీ యంత్రాల పనితీరు పై లోతుగా సమీక్ష జరిపారు. సింగరేణి సంస్థ రానున్న కాలంలో 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోనుంది కనుక సీ హెచ్ పీ ల సామర్థ్యాన్ని కూడా క్రమంగా పెంచాల్సి ఉందన్నారు, ప్రస్తుతం సింగరేణి వ్యాప్తంగా 11 భారీ సీ హెచ్ పీ లు ఉన్నాయని, వీటికి అదనంగా మరో 2 సీ హెచ్ పీ లు, ఒక సైడింగ్ ఏడాదిలోగా అందుబాటులోకి రానున్నాయన్నారు. 5 మిలియన్ టన్నుల సామర్థ్యంతో రామగుండం-2 ఏరియాలో జీడీకే-6 సీ హెచ్ పీ ని, ఈ ఏడాది ప్రారంభం కానున్న కొత్తగూడెం వీకే ఓపెన్ కాస్ట్ గనికి అనుబంధంగా 6 మిలియన్ టన్నుల సామర్థ్యంతో సీ హెచ్ పీ ని, మందమర్రి ఏరియాలో 2 మిలియన్ టన్నుల సామర్థ్యం గల కేకే-1 రైల్వే వార్ఫ్ లోడింగ్ సైడింగ్ ని నిర్మించనున్నామని, కనుక ఈ నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయించాలని అధికారుల్ని ఆదేశించారు. బొగ్గు ఉత్పత్తితో పాటు బొగ్గు రవాణా కూడా చాలా కీలకం కనుక బొగ్గు లోడింగ్ కోసం వచ్చిన రేకులను వెంటవెంటనే నింపి పంపించాలని, జాప్యం వలన పెనాల్టీలు పడే అవకాశం ఉందన్నారు.కనుక మరింత చురుకుగా లోడింగ్ జరపాలన్నారు.సింగరేణి వ్యాప్తంగా ఉన్న కంపెనీ భారీ యంత్రాలతో ప్రస్తుతం రోజుకు 1.6 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ మాత్రమే తొలగిస్తున్నామని, యంత్రాలను పూర్తి పనిగంటలు వినియోగించి రోజుకు కనీసం 2.00 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం భారీ యంత్రాల వినియోగం 13 నుండి 14 గంటలు మాత్రమే ఉందని, దీనిని ఖచ్చితంగా 20 గంటలకు పెంచాలని అప్పుడే లక్ష్యాలు సాధించగలమన్నారు. సాయంత్రం పూట ఆయన సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం పనితీరు పైన మరియు సోలార్ విద్యుత్ ప్లాంట్ల పనితీరు ,కొత్త ప్లాంట్ల ఏర్పాటుపై సమీక్షించారు. ఈ సమావేశంలో ఆయనతో పాటు డైరెక్టర్ (ఇ అండ్ ఎం మరియు ఆపరేషన్స్) డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ (పి పి అండ్ పర్సనల్) జి వెంకటేశ్వర్ రెడ్డి, జనరల్ మేనేజర్ ( కోఆర్డినేషన్) ఎస్ .డి.ఎం .సుభాని, జనరల్ మేనేజర్ (సిపిపి) మనోహర్, జిఎం (మార్కెటింగ్ ) రవి ప్రసాద్, జనరల్ మేనేజర్ ఫైనాన్స్ ఎం సుబ్బారావు , జిఎం మెటీరియల్ ప్రొక్యూర్మెంట్ మల్లెల సుబ్బారావు, జి ఎం (ఓసిపీ లు) డి వి ఎస్ సూర్యనారాయణ రాజు, జి ఎం,( సి హెచ్ పి లు) ఎం. తిరుమల రావు పాల్గొన్నారు. కొత్తగూడెం కార్పొరేట్ నుంచి విభాగాల జనరల్ మేనేజర్లు, అన్ని ఏరియాల నుండి జనరల్ మేనేజర్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షలో పాల్గొన్నారు.

---

# ఈనెల 4న హెడ్ ఆఫీస్ వద్ద జరిగే ధర్నా జయప్రదం చేయండి

### -సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం (ఎస్ సి కె ఎస్) పిలుపు





**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)-** సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులుగా బెల్ట్ క్లీనింగ్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు స్కిల్డ్ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాంట్రాక్టు కార్మి క సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో ఈనెల 4వ తేదీన సింగరేణి హెడ్ ఆఫీస్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు కే బ్రహ్మాచారి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా రుద్రంపూర్ ఆర్ సి హెచ్ పి లో కాంట్రాక్టు కార్మికులను ఉద్దేశించి బ్రహ్మాచారి మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా ఈ రాష్ట్రంలో సింగరేణి కాంట్రాక్టు కార్మికులుగా బెల్ట్ క్లీనింగ్ మీద పనిచేస్తున్న వారికి కనీస వేతనం అమలు చేయకుండా సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు . కోల్ ఇండియాలో నిర్ణయించిన వేతనాలు అమలు చేయకుండా, సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల పట్ల వివక్షతను పాటిస్తూ వేతనాలు పెంచకుండా, స్కిల్ వేతనాలు ఇవ్వకుండా, అన్ స్కిల్ వేతనాలు ఇస్తూ వారి శ్రమను దోచుకుంటున్నారని విమర్శించారు. సింగరేణి లాభాల బాటలో నడుస్తున్న నేటి సమయంలో సింగరేణి అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న సింగరేణి పర్మినెంట్ కార్మికులతో పాటు కాంట్రాక్ట్ కార్మికులు కూడా ఉన్నారనే విషయాన్ని సింగరేణి యాజమాన్యం, కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని ఆయన అన్నారు .ఎన్నికల ముందు ఓట్ల కోసం ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచినాక కాంట్రాక్టు కార్మికులకు వేతనం ఎందుకు పెంచలేదో సమాధానం చెప్పాలని ఆయన అన్నారు. కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెరగాలంటే పోరాటాలు అనివార్యమని ప్రతి ఒక్కరు ఐక్యంగా ఉద్యమించి సింగరేణి కాంట్రాక్టు కార్మికులు ఒక తాటిపై నిలిచి కనీస వేతనాలు అమలు కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం బ్రాంచ్ సహాయ కార్యదర్శి భూక్య రమేష్, నాయకులు భాస్కర్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

---

# రాష్ట్ర స్థాయి ఈత పోటీల్లో కొత్తగూడెం యువకుల ప్రతిభ

### -సాయి శ్రీవాత్సవ్ కి మూడు , నాగచైతన్యకు రెండు పతకాలు



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)-** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్రస్థాయి ఈత పోట ల్లో కొత్తగూడెం యువ కులు ప్రతిభ చాటారు. శని వారం హైదరాబాదు లోని జియాన్ స్పోర్ట్స్ అకా డమీలో నిర్వహిం చిన రాష్ట్ర స్థాయి ఈత పోటీల్లో కొత్తగూడెం యువకులు ఐదు పతకాలు సాధించారు. నవభారత్ పబ్లిక్ స్కూల్లో విద్యానభ్యసిస్తున్న కొట్టే సాయి శ్రీ వాత్సావ్ మూడు కాంస్య పథకాలు, బండారి నాగ చైతన్య రెండు కాంస్య పతకాలు సాధించారు. సాయి శ్రీ వాత్సవ్ 50 మీటర్స్ ఫ్రీ స్టయిల్ , 50 మీటర్ బ్రెస్ట్ స్ట్రోక్, 200 మీటర్ బ్రెస్ట్ స్ట్రోక్ లో పతకాలు సాధించగా, నాగచైతన్య 400 మీటర్స్ ఐ. ఎం , 200 మీటర్స్ ఫ్రీ స్టైల్ లో పతకాలు సాధించారు.నవభారత్ పబ్లిక్ స్కూల్ పాఠశాల ప్రిన్సిపల్ ఎం.వి రెడ్డి, స్విమ్మింగ్ కోచ్ లు హనుమంతరాజు, సామ్యూల్, సంధ్య సామంత్ లు విద్యార్థులను అభినందించారు.

# ఆటో మోటార్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

## -ఈనెల 5న హైదరాబాద్‌లో జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా, -జయప్రదం చేయ్యాలని కోరిన టియుసిఐ

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -**

ఆటో మోటార్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 5 న హైదరాబాద్ లో జేఏసీ ఆధ్వర్యంలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టియుసిఐ) ఆధ్వర్యంలో గోడ పత్రికలను విడుదల చేశారు. తెలంగాణలో ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆటో జేఏసీ ఆధ్వర్యంలో నవంబర్ 5న ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న మహా ధర్నాను జయప్రదం చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి ఏదులాపురం గోపాలరావు ఆటో కార్మికులను కోరారు. చలో హైదరాబాదును జయప్రదం చేయాలని శనివారం జూలూరుపాడు మండల కేంద్రంలో బస్టాండ్ ఆటో అడ్డా,చంద్రుగొండ క్రాస్ రోడ్డు అడ్డాల వద్ద గోడపత్రికలను ఆవిష్కరించారు.అనంతరం గోపాలరావు మాట్లాడుతూ గత ప్రభుత్వానికి అనేక సందర్భాలలో ఆటో సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఆటో కార్మిక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలనీ పలుమార్లు వినతి పత్రాలు ఇయ్యడం జరిగిందని తెలిపారు. 10సంవత్సరాలు గడిచినా కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయలేదని, అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ప్రకటించి, సంవత్సరానికి రూ 12 వేలు,ఇన్సూరెన్స్ కలిపి ఇస్తామన్న విషయాన్నీ గుర్తుచేసారు.అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం



కలిపించడంతో రాష్ట్రంలోని ఆటో డ్రైవర్లకు జీవన ఉపాధి దెబ్బతిని తీవ్రంగా నష్టపోయారని అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా నష్టపోయిన ఆటో డ్రైవర్లను ఆదుకుంటామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అనేక సందర్భాల్లో చెప్పడం జరిగిందన్నారు. 10 నెలలు గడుస్తున్న ప్రభుత్వం ఆటో డ్రైవర్లు కార్మికుల పట్ల స్పందించకపోవడం శోచనీయమన్నారు.ఆటో కార్మికులకు ఇళ్ల స్థలాలు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇప్పించాలని గోపాలరావు డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో టియుసిఐ కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు రాయల సిద్దు,ఆటో కార్మికులు కంగాల రంజిత్, మోటపోతుల ఆనంద్, దెబ్బెందుల నరేష్,నేలాల నవీన్, కొమ్ముగిరి కామేష్, కాకటి నరసింహారావు, తంబర్ల వెంకటేశ్వరరావు, గుగులోతు కిషన్, సునావత్ సాయిరాం,మధు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ప్రజాస్వామిక విప్లవ సాధనకై పోరాడటమే అమరులకు నిజమైన నివాళి

## - జడ సీతారామయ్య తుపాకుల నాగేశ్వరరావు.

**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-**

నూతన ప్రజాస్వామిక విప్లవ సాధనకై పోరాటమే అమరవీరులకు నిజమైననివాళి అని సిపిఐ(ఎం-ఎల్)న్యూ డెమోక్రసీ ఖమ్మం, వరంగల్ జిల్లాల ఏరియా కమిటీ నాయకులు జడ సీతారామయ్య, ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు అన్నారు. శనివారం అమర వీరుల వారోత్సవాల్లో భాగంగా ఇల్లెందు సుభాష్ నగర్ లో బొర్ర వీం స్వామి, సత్యనారాయణపురంలో సాధినేని లక్ష్మయ్య ల స్మారక స్థూపాల వద్ద జెండాలు ఆవిష్కరించిన అనంతరం వారు పాల్గొని మాట్లా డారు. భూమికోసం, భుక్తి కోసం పీడిత ప్రజల విముక్తి కోసం దీర్ఘ కాలిక ప్రజా యుద్ధ పంథాలో పనిచేస్తూ ప్రజా సమస్యలపై అనేక పోరాటాలను నిర్వహిస్తుందని అన్నారు. ఈక్రమంలో ఎంతోమంది నాయకులు, కార్యకర్తలు తమ విలువైన ప్రాణాలను అర్పించారన్నారు.దేశంలో రోజురోజుకు పేదరికం పెరిగిపోతుందని కూడు,గూడు,గుడ్డ కోసం ప్రజలు ఆందోళన చేయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు.ఫాసిస్టు మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ముందుగా బొర్ర వీరస్వామి స్మారక స్థూపం వద్ద పార్టీ సీనియర్ సభ్యులు వెంకటాచారి,



సాధినేని లక్ష్మయ్య స్మారక స్థూపం వద్ద పార్టీ సీనియర్ నాయకులు పీకే వెంకయ్య పార్టీ జెండాలను ఆవిష్కరించారు.పార్టీ పట్టణ కార్యదర్శి కొక్కు సారంగపాణి, పట్టణ కమిటీ సభ్యులు మండల వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా, డివిజన్, పట్టణ నాయకులు ఎండి. రాసుద్దిన్,మోకాళ్ళ రమేష్,తోడేటి నాగేశ్వరరావు, కొండపల్లి శ్రీనివాస్,డి. మోహన్ రావు, రామిశెట్టి నరసింహారావు, రావూరి ఉపేందర్ రావు, మండల వీరయ్య, నాగలక్ష్మీ, కొర్స రమేష్,నూనేశ్వర్ రావు,జి.వి. సత్యనారాయణ,ఎన్. గోపయ్య,పి డి ఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి జి.మస్తాన్, జిల్లా కార్యదర్శి ఇరప రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# పాండరంగ భజన మందిరంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే కూనంనేని

**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–**





పట్టణపరిధిలో పాండరంగ భజన మందిరంలోని ఆలయ ప్రాంగణంలో స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు శనివారం మొక్కలు నాటారు. ముందుగా ఆలయ కార్యనిర్వహణాధికారి కె. సులోచన, అర్చకులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం పూజలు నిర్వహించి , ఆశీర్వచనం చేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయానికి 100 మొక్కలు అందజేసిన మొక్కల రాజశేఖర్ ను ఎమ్మెల్యే కూనంనేని ఘనంగా సన్మానించి, అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తులు, సేవకులు ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో 35వ వార్డ్ కౌన్సిలర్ బండారి రుక్మాంగాధర్, మహాత్మ జ్యోతిబాపూలే బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి ముత్యాల హనుమంతరావు, గౌరీశంకర్, గాజుల శ్రీనివాస్ పటేల్, ప్రముఖ యోగ గురువులు గుమలాపురం సత్యనారాయణ కొచ్చర్ల కమల రాణి, సమాజ సేవకులు భోగ లక్ష్మీ, జయశ్రీ, ఉమ, దివ్య, సంపూర్ణ, రాణి, లగడపాటి రమేష్ చంద్, బుక్యా నరేష్, పల్నాటి ప్రశాంత్, కొంచెర్ల రాకేష్ కాంత్, ఆలయ అర్చకులు శ్రీరంగం రమణాచార్యులు, శ్రీరంగం రంగాచార్యులు, వేదుల శ్రీరామచంద్ర మూర్తి, పండిత్ దినేష్ కుమార్ శర్మ సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం-హాజరైన ఎమ్మెల్యేలు

**కొత్తగూడెంటౌన్,సూర్య (మేజర్‌న్యూస్) -**



కొత్తగూడెం కోల్ ఆఫీసర్స్ అసోసియేషన్ క్లబ్‌లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం శని వారం అట్టహాసంగా ప్రారంభమైంది.ఏఐసీసీ ఆదేశానుసారం టీపీసీసీ సూచన మేరకు, ఆర్థిక,విద్యా ఉపాధి రాజకీయ, కులగణన సర్వేపై అవగాహన, జిల్లా విస్తృతస్థాయి సమావేశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ పొదెం వీరయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, జారే ఆదినారాయణ, హాజరవుగా, వారితో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, మాజీ జెడ్పి ఛైర్ పర్సన్ కంచర్ల చంద్రశేఖర్లు , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ టీపిసిసి సభ్యులు అనుబంధ సంఘాల నాయకులు, చిల్లలోని అన్ని మండలాల నుంచి విచ్చేసిన ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైయ్యారు.

# ఘనంగా సమాధుల పండుగ

## -ఆర్ సియం విచారణగురువు రెవరెండ్ ఫాదర్ యాకోబు

**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -**



మండల పరిధిలోని వివిధ చర్చ్ ఆధ్వర్యంలో సకల ఆత్మల సమాధుల వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని, ఆళ్లపల్లి ఆర్సిఎం విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ కూరపాటి యాకూబ్, సిఎస్ఐ చర్చి రెవరెండ్ పాస్టర్ గుజ్జర్లపుడి ఏసుపాదం జయమనిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శనివారం ఉమ్మడి గుండాల, ఆళ్లపల్లి మండలాల్లోని క్రైస్తవ భక్తులు సకల ఆత్మల కోసం, మృతి చెందిన వారికోసం, సమాధులలో ప్రత్యేక ప్రార్థనలను, చేస్తూ, వారి ఆత్మలు మోక్ష మార్గానికి చేరుకోవాలని, ప్రత్యేక పూజలను, ప్రార్థనలను సమర్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ మలిపెద్ది కన్నయ్య, సంఘ నాయకులు నిట్ట చిరంజీవి, చంద్రకాంత్, చంటి, దీనసేవాసభ సిస్టర్స్ మేరీ చాందల్, దామరిస్, సిస్టర్ ప్రిన్సిపాల్ మహిత, ఉమ్మడి ఖమ్మం జిల్లా జ్యోతిర్మయి యానిమేటర్ పరమ ప్రభాకర్ సంఘ నాయకులు నాగేశ్వరరావు, రాంబాబు, రామ్మూర్తి, మహిళా నాయకురాలు మమత, సునీత, సంతోషమ్మ, విజ్జమ్మ, మణెమ్మ, కౌసల్య, బాయమ్మ, ప్రమీల, మౌనిక, రోజా, జ్యోతి, సుజాత, పరమ సులోచన, రాజీ, మంగా, సునీత, జీవన్, నవీన్, కిరణ్, దాసు అబ్బాస్, రత్తయ్య, గ్రామ పెద్దలు శేఖర్, స్వామిదాస్, ప్రసాద్, బాబు, ప్రవీణ్, నవీన్, మోషేకు పాల్గొన్నారు.

# ఈనెల 6వ తేదీ నుండి మండలంలో సమగ్ర కుటుంబ సర్వే

## -30 పంచాయతీలకు 116 ఎన్యుమరేటర్‌లు

## -4వ తేదీన విధులు నిర్వహించే వారికి శిక్షణ తరగతులు

**అశ్వారావుపేట సూర్య, మేజర్‌న్యూస్)-**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా చేపట్టిన సమగ్ర సర్వేలో భాగంగా అశ్వారావుపేట మండలంలోని 30 గ్రామ పంచాయతీలలో జరుగు కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని తహశీల్దార్ కృష్ణ పసాద్ సూచించారు. మండల పరిధిలోని గ్రామాలకు 116 ఎన్యుమరేటర్ బ్లాక్‌లుగా గుర్తించి వాటికి ప్రభుత్వ ప్రైమరీ పాఠశాల ఉపాధ్యాయుల చేత రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం 6వ తేదీ నుండి సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇట్టి సర్వేకు విధులు నిర్వహించబోవు సిబ్బందికి 4వ తేదీన స్థానిక రైతువేదికలో శిక్షణ తరగతులు జరుగతాయన్నారు. సర్వే సమయంలో ప్రతీ ఇంటికి ఇంటినెంబర్ యజమాని పేరు వంటి వివరాలతో స్టిక్కర్ అంటించడం జరుగుతుందన్నారు. అట్టి స్టిక్కర్ అంటించని ఇల్లు సర్వే జరగనదిగా భావించి సంబంధిత గ్రామ కార్యదర్శిని గాని, ఎంపిడిఓను గాని, తహశీల్దార్‌ను గాని సంప్రదించినట్లయితే సర్వే చేయు విషయంలో తగు చర్యలు తీసుకుంటామన్నారు. కావున ఇట్టి సర్వేలో ప్రజలందరూ పాల్గొని సర్వే సిబ్బందికి సహకరించాలని తహశీల్దార్ తెలిపారు.

## పోలీస్ వర్సెస్ ప్రెస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్

### -ఉత్సాహంగా పాల్గొన్న ఇరు జట్లు





జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)-
జూలూరుపాడు మండల ప్రెస్ రిపోర్టర్స్,మండల పోలీస్ ల మధ్య శనివారం ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. జూలూరుపాడు ఎస్సై బానోత్ రాణా ప్రతాప్ ఆధ్వర్యంలో పోలీస్ జట్టు, ప్రెస్ రిపోర్టర్ మాదినేని సతీష్ ఆధ్వర్యంలో ప్రెస్ జట్టు క్రికెట్ ఆటలో పాల్గొన్నాయి. ఇరు జట్ల లోని సభ్యులు ఎంతో ఉత్సాహంగా రెండు మ్యాచ్ లు ఆడాయి. రెండు మ్యాచ్ లను పోలీస్ జట్టు గెలవగా,ప్రెస్ జట్టు క్రికెట్ అభిమానుల మనసును గెలిచింది. అనంతరం ఎస్సై రాణా ప్రతాప్ మాట్లాడుతూ తీరిక లేని జీవితాలను గడుపుతున్న పోలీస్, నిరంతరం వార్తల సేకరణలో విశ్రమించకుండా ఉంటున్న పాత్రికేయ మీడియా మిత్రులను ప్రశాంతమైన ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉంచాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. తద్వారా స్నేహపూరితమైన వాతావరణం మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు.గెలిచిన పోలీస్ జట్టు కెప్టెన్ రాణా ప్రతాప్ కు ప్రెస్ మిత్రులు బహుమతి ప్రధానం చేసారు.

## గుండాల గిరిజన గురుకులంలో మెస్ చార్జీల పెంపు పట్ల హర్షం




గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-
గురుకుల హాస్టల్ లో దాదాపు 40% శాతం మెస్ చార్జీల పెంపు గత ఏడు సంవత్సరాల నుండి విద్యార్థులు ఎదురుచూస్తున్న ఈ మెస్ చార్జీల పెంపు పట్ల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఇతర మంత్రులకు గుండాల గిరిజన గురుకుల ప్రిన్సిపల్ వి సత్యనారాయణ, అధ్యాపక బృందం విద్యార్థులు శనివారం కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ మెస్ చార్జీలు పెంపుతో మూడవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు నెలకి రూ 1330లు, 8వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు నెలకు రూ 1540లు, ఇంటర్ విద్యార్థులకు రూ 2100లు పెంచడంతో దాదాపు 40% పెంచడం ద్వారా విద్యార్థులకు సరైన పౌష్టికాహారాన్ని అందించగలుగుతామన్నారు. మెస్ చార్జీలు పెంచినందుకు గాను ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని

### -పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు





సుజాతనగర్,సూర్య (మేజర్ న్యూస్)-
మండలపరిధిలో దేగలమడుగులోని జన్నింగ్ మిల్లులో సీసీఐ ద్వారా ప్రత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో కలిసి టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తేమ శాతం ద్వారా పత్తి గిట్టుబాటు ధర నిర్ణయించబడుతుందని, సీసీఐ కొనుగోలు కేంద్రంలో ప్రయివేట్ వ్యాపారులను ప్రోత్సాహించవద్దని, సీసీఐ బయ్యర్ మాత్రమే మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని కోరారు. రైతులు తేమ శాతం తక్కువ ఉండేలా చూసుకొని ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. ఈ క్రమంలో రైతులకు ఎటువంటి నష్టం చేసిన వారి కోసం పోరాటం చేసేందుకు ఎమ్మెల్యే తో పాటుగా కాంగ్రెస్ నేతలు సిద్ధంగా ఉంటామని సీసీఐ కేంద్ర నిర్వాహకులు నిష్పక్షపాతంగా ఉండాలని కోరారు.

## ఇల్లందులో సిపిఎం జిల్లా మూడవ మహా సభలను జయప్రదం చేయండి

### - సిపిఎం జిల్లా నేతలు.




ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-
ఇల్లందు పట్టణం లో డిసెంబర్ 20,21 న జరుగు సీపీఎం పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి అన్నవరపు కనకయ్య, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు, ఏజె రమేష్ లు పిలుపునిచ్చారు. శనివారం సిపిఎం పార్టీ ఏలూరి లక్ష్మీనారాయణ భవన్లో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు అబ్దుల్ నబీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సింగరేణి బొగ్గు గనుల పుట్టినిల్లు, పోరాటాల పురిటి గడ్డ బొగ్గుట్ట లో భారత కమ్యూనిస్టుపార్టీ (మార్క్సిస్టు) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 3వ మహాసభలను ఏర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగాక నీళ్లు నిధులు నియామకాలు అంటూ సకల జనుల అండతో అధికారంలో కి వచ్చిన టిఆర్ఎస్, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభించి గత ఎన్నికల్లో ప్రజలచేత చిత్కారింపబడ్డారని తెలిపారు. 6 గ్యారెంటీలు అమలు చేస్తామని ప్రజా పాలన కొన సాగిస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కార్మిక కర్షక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నారని,గ్యారెంటీలు అమలు చేయడం లో తాత్సారం చేస్తున్నారని అన్నారు.కేంద్రంలో అధికారం లో ఉన్న ఫాసిస్టు బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ, మతాల మధ్య చిచ్చు పెట్టి మైనారిటీ వర్గాల ప్రజలను అభద్రతా భావాన్ని కలిగిస్తున్నదని అన్నారు. కార్మికులకు నష్టం కలిగించే 4లేబర్ కోడ్లు,రైతు నల్ల చట్టాలు తెచ్చి కార్పోరేట్ అనుకూల వైఖరి ప్రదర్శిస్తూ ఉన్నదని,అధిక ధరలను నియంత్రించకుండా సమస్త ప్రజలకు అన్యాయం చేస్తున్నదని వారు తెలిపారు. ఈ నేపథ్యం లో అత్యంత పెద్ద గిరిజన నియోజక వర్గం, చారిత్రాత్మక పట్టణం సింగరేణికి పుట్టినిల్లయిన ఇల్లందులో నాటి నుండి నేటి వరకు పాలకుల వివక్ష కు గురిఅవుతున్నదని, 2016 లో నాటి తెలంగాణ ముఖ్య మంత్రి కేసీఆర్ సీతారామ ప్రాజెక్టు శంకుస్థాపన చేశారని, ఆ పాత డిజైన్ కాక ఇప్పుడున్న పాలకులు ఇల్లందు, కొత్తగూడెం, గార్ల, బయ్యారం,సింగరేణి, కామేపల్లి మండలాలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మొత్తానికి త్రాగునీరు, సాగునీరు, గృహ అవసరాలకు మిషన్ భగీరథ నీళ్ళు అందించాలని వారు కోరారు. ఈ విలేకరుల సమావేశంలో ఆలేటి కిరణ్ కుమార్, తాళ్లూరి కృష్ణ,మన్యం మోహన్ రావు, సుడిగాలి వెంకట నరసయ్య, ఎం లక్ష్మీ,సర్వన్ కుమార్, మాదారపు వెంకటేశ్వర్లు, వాసం రాము, ఎం డి జైబున్నీసా, సంధ్య, సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

## విప్లవోద్యమంలో అమరుల త్యాగం స్ఫూర్తిదాయకం




ఇల్లందుటౌన్,సూర్య(మేజర్ న్యూస్)-
ఈనెల 1 వ తేదీ నుండి 9 వరకు అమరవీరులను స్మరిస్తూ అమరవీరుల సంస్మరణ సభలు నిర్వహించాలని సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగాశనివారం ఇల్లందు పట్టణంలోని కరెంట్ ఆఫీస్ సెంటర్ వద్ద అమరుడు బోర్ర వీరస్వామి స్థూపం వద్ద, సత్యనారాయణపురం లోని అమరుడు సాదినేని లక్ష్మయ్య స్తూపం వద్ద ఎర్రజెండా ఎగరవేసి విప్లవ జోహార్లను తెలిపారు.ఇల్లందు పట్టణ సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ సీనియర్ నాయకుడు బి ఎన్ కాంతారావు జెండాలు ఎగురవేయగా జిల్లా నాయకుడు బాణోత్ రాంసింగ్ మాట్లాడుతూ మనిషిని వేరొక మనిషి దోచుకునే దోపిడి వ్యవస్థ మారాలని, అంతరాలు లేని వ్యవస్థ ఏర్పడాలని, సమ సమాజం రావాలని కోరుతూ తమ ప్రాణాలను ఎందరో వీరులు తృణప్రాయంగా అర్పించారన్నారు.భారత ప్రజల విముక్తి మార్గమైన విప్లవోద్యమన్ని అణిచివేసేందుకు దోపిడి వర్గాలు కుట్రలు పన్నుతు విప్లవకారులను బూటకపు ఎదురు కాల్పుల పేరుతో హత్య చేసారని,చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యహింసే కాకుండా విప్లవకారుల ముసుగు కప్పుకున్న మాఫియాల చేతిలో కొందరు అమరులవ్వగా, అనారోగ్యంతో కొందరు అమరులయ్యారని వారందరికీ విప్లవ జోహార్లు అర్పించిన్నట్లు పేర్కొన్నారు. ప్రజాస్వామ్య ముసుగులో పార్లమెంటరీ వ్యవస్థ రూపేణా పెట్టుబడిదారులు, భూస్వాములు ఈ దేశ పాలకవర్గాలను నడిపిస్తున్నారని,వారి ఏజెంట్లుగా మారిన పాలకవర్గాలు ప్రజా సంక్షేమ వాన్ని విస్మరించి విప్లవోద్యమన్ని నిర్మూలించడమే తమలక్ష్యంగా ఎన్నుకున్నారని, బ్రాహ్మణ హిందుత్వ భావజాలంతో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ చట్ట సవరణల పేరుతో ఈ దేశ అటవీ సంపదను బహుళ జాతి కంపెనీలకు అప్పనంగా అప్పజెప్పేందుకు కుట్ర పందుతున్నారని, కార్మికులను బానిసలుగా మారుస్తూ కార్మిక చట్టాల సవరణ చేస్తూ అటు ఆదివాసి, గిరిజన, దేశ రైతాంగ, కార్మికులకు తీరని ద్రోహం చేస్తున్నాడన్నారు. ఈ క్రమంలోనే ప్రశ్నించే గొంతులను నొక్కుతూ తమ నియంతృత్వ పాలను కొనసాగిస్తున్నాడని, నరేంద్ర మోడీ ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొడుతూ ప్రతిఘటన పోరాటాలను తీవ్రతరం చేస్తూ విప్లవోద్యమన్ని పురోగమింప చేయడమే వీరులకు నివాళులు అని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ సాంబ, జిల్లా ప్రధాన కార్యదర్శి జే గణేష్, పి వై ఎల్ నాయకులు ఆర్ సతీష్, బి శివ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా భానోత్ రాంబాబు ఎంపిక

### -ఇల్లందు మార్కెట్ యార్డ్‌ను అభివృద్ధి చేస్తా.



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-
ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా ఇల్లందు మండలం మాణిక్యారం గ్రామానికి చెందిన బానోతు రాంబాబు ఎంపికయ్యారు. ఆదివారం ఇల్లందు వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రమాణం స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు పొంగులేటి తుమ్మలతోపాటు ఇద్దరు శాసనసభ్యులు రానున్నారు. ఈ సందర్భంగా సూర్య దినపత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ ఇల్లందు వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా తనను ఎంపిక చేసినందుకు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్యకు ప్రత్యేక ధన్యవాదాలను తెలిపారు. ఇల్లందు నియోజకవర్గ రైతాంగానికి దళారుల నుండి ఏ సమస్య వచ్చినా శాసనసభ్యులు కోరం కనకయ్య సలహా సూచన మేరకు కృషి చేసి సమస్యను పరిష్కరిస్తానని ఆయన తెలిపారు.ఇల్లందు వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి పథంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తానన్నారు. ఇల్లందు వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతు లకు కావలసిన సౌకర్యాలను సమకూర్చేందుకు ప్రయత్నిస్తానని తెలిపారు. నన్ను నమ్మి ఈ పదవి ఇచ్చినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి సుధాకర్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, భట్టి విక్రమార్కులకు నా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇల్లందు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని భలోపేతం చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

# రఘునాథపాలెం మండలం నందు పలు కార్యక్రమాలకు హాజరైన మాజీ మంత్రి పువ్వాడ






**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్**



చిమ్మపూడి గ్రామం నందు లింగంపల్లి వెంకన్న మనవడి అన్నప్రాసన కార్యక్రమానికి హాజరయ్యారు మరియు ఇటీవల మరణించిన కాంపాటి రాములు గారి దశదిన కర్మకు హాజరయ్యారు. జీకే బంజర గ్రామం నందు భూక్యా లక్ష్మణ్ భార్య మంగ ఇటీవల మరణించగా వారి దశదిన కర్మకు హాజరయ్యారు.పువ్వాడ ఉదయ్ నగర్ గ్రామం నందు బత్తుల వెంకటేశ్వర్లు భార్య సావిత్రి మరణించగా వారి పార్దివదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. శివాయిగూడెం గ్రామం నందు మరణించిన గార్లపాటి కళ్యాణ్,గార్లపాటి విజయ్ కుమార్ కుటు ంబాలను పరామర్శించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్థిం చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి గుత్తా రవి,ఖమ్మం నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమా ౕ,దొంతు సత్యానా రాయణ,పిన్ని కోటేశ్వరరావు,మెంటం రామా రావు ,కొంటెముక్కల వెంకటేశ్వర్లు,తాత వెంకటేశ్వర్లు, ముత్తయ్య, సైదు లు, భద్రయ్య,( శీను,విజయ్,రవి,రాములు,నంద,నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# పామాయిల్ ఫ్యాక్టరీ మేనేజర్ ను సన్మానించిన లాయన్స్ క్లబ్ ప్రోగ్రాం కన్వీనర్ దారా యుగంధర్

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –**



పామ్ ఆయిల్ రైతుల శ్రేయస్సు కోసం నిత్యం తపిస్తూ పామాయిల్ పంట అధిక ధర కోసం కృషిచేసిన అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీ మేనేజర్ కళ్యాణ్ ను జిల్లా ఆర్యవైశ్య సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్, లయన్స్ క్లబ్ ప్రోగ్రాం కన్వీనర్ దారా యుగంధర్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఈ ప్రాంతంలో పామాయిల్ పంట విస్తరించడానికి పామాయిల్ ఫ్యాక్టరీ మేనేజర్ కళ్యాణ్ చేసిన సేవలు అమోఘం అని అన్నారు. ఈ క్రమంలోనే పామాయిల్ పంట మెలుకువలపై రైతులకు అవగాహన కలిగించి పామాయిల్ రైతులు అధిక దిగుబడును సాధించే దిశలో కళ్యాణి ఎనలేని సేవలను అందించారన్నారు. పామాయిల్ ఫ్యాక్టరీ అభివృద్ధి కోసం పాటుపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మండల లైన్స్ క్లబ్ సెక్రటరీ రాచూరి వేణు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

## – జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)–**

వరంగల్ –ఖమ్మం –నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్– ఖమ్మం–నల్గొండ నియోజకవర్గ పరిధిలోని ఉపాధ్యాయులు తమ ఓటు ద్వారా ఎమ్మెల్సీ ని ఎన్నుకోవాల్సి ఉందని, ఈ నెల 6వ తేదీ లోగా ఓటు హక్కు నమోదు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఓటు హక్కు నమోదు చేసుకోవడానికి అర్హత వివరాలు ఉపాధ్యాయుల్లో ఎవరైతే 2018 నవంబర్ ఒకటో తేదీ నుండి 2024 అక్టోబర్ 31వ తేదీ వరకు మూడు సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకున్న ఉపాధ్యాయులు ఫామ్ 19 ద్వారా దరఖాస్తు నింపి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఆన్లైన్లో కూడా ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వెబ్సైట్లో రిజిస్టర్ చేసుకోవచ్చు అన్నారు.

# ధూపదీప నైవేద్యా సామాగ్రి పంపిణీ

## –గ్రామ దేవతలను కొలిచే దేవరబాలలకు ఆసరా

**కరకగూడెం,సూర్య (మేజర్ న్యూస్) –**




మండలంలోని భట్టుపల్లి గుబ్బలమంగమ్మ ఆలయ దర్మకర్త కోటగిరి సతీష్ ఆధ్వర్యంలో దీపావళి, కార్తీక మాసం సందర్భంగా కరకగూడెం, పినపాక, మణుగూరు మండలాల్లోని సుమారు 50 అమ్మవారి ఆలయాల్లో దేవరబాలలకు దానధర్మ చారిటిబుల్ ట్రస్ట్ సహకారంతో ఆలయాలకు పూజసామాగ్రి కిట్లను శనివారం ట్రస్ట్ సభ్యులు కోటగిరి సతీష్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆలయాలకు దీపదూప నైవేద్యాలకు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఎంతో ప్రసిద్ధి గ్రాంచిన భట్టుపల్లి గుబ్బలమంగమ్మ ఆలయంలో కార్తీక మాసంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా ఆలయ ప్రాంగాణంలో పాలు, శివకేశవుల పూజలు ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి ఈశ్వరోజు ప్రణయ్ చారి, ట్రస్ట్ సభ్యులు ముద్దం సతీష్, గాడిపల్లి సతీష్, బిర్ర విష్ణు, జక్కియాకన్న, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి వారి పడి పూజలో పాల్గొన్న మాజీ మంత్రి పువ్వాడ..



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఈ రోజు సాయంత్రం అష్టలక్ష్మి దేవాలయం నందు బిక్కసాని జస్వంత్ స్వామి నిర్వహించిన అయ్యప్ప పడి పూజ కార్యక్రమ ంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు పాల్గొన్నారు. అయ్యప్ప స్వామి మాల 41 రోజులు అతి నిష్టతో నియమాలతో వేస్తారని పవిత్ర హృదయంతో దేవుణ్ణి ప్రార్థిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,కార్పొరేటర్లు ప్రశాంతి లక్ష్మి, నాగండ్ల కోటేశ్వరరావు,కూరాకుల వలరాజు,చిరుమామిళ్ల లక్ష్మి నాగేశ్వరరావు, నాయకులు సంతోష్, సాయి,దిలీప్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం నందు పలు కార్యక్రమాలకు హాజరైన మాజీ మంత్రి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

**ఖమ్మం (సూర్య బ్యూరో):**






బల్లేపల్లి 3వ డివిజన్ కార్పొరేటర్ మలీదు జగన్ ఇటీవల గుండెపోటుతో మరణించగా వారి మృతికి నివాళులు అర్పించి కుటుంబాన్ని పరామర్శించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్థించారు.వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.వారి మరణం తీరని లోటని తన ప్రగాఢసానుభూతి తెలియజేసారు.పుట్టకోట 15వ డివిజన్ నందు దుండేటి సత్యనారాయణ రెడ్డి భార్య సులోచన గారు ఇటీవల మరణించగా వారి దశదిన కర్మకు హాజరయ్యారు.సిపిఐ నాయకులు జానీమియా గారి తల్లి ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్థించారు. 3వ డివిజన్ బి.ఆర్.ఎస్ పార్టీ బిసి నాయకుడు పురం వెంకన్న గారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు,టేకులపల్లి ఆంధ్ర బ్యాంకు సొసైటీ చైర్మన్ బీరెడ్డి నాగచంద్రా రెడ్డి,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,పార్టీ ప్రచార కార్యదర్శి షకీనా,నాయకులు షేక్ ఉస్మాన్,కాట్రాల శ్రీరాములు ,రవి,సత్యవర్ధన్ రెడ్డి,దినేష్,సద్దాం,నెమలి కిషోర్,అనిల్,ఫ్రాన్సిస్ పాల్గొన్నారు.

# పాల్వంచ అయ్యప్పస్వామి దేవాలయంలో స్వాములకు అన్నదానం

## –ప్రారంభించిన రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–**

తెలంగాణా రాష్ట్రంలోనే ప్రసిద్ధి చెందిన దేవాల యంగా కీర్తించబడుతున్న పాల్వంచ అయ్యప్పస్వామి దేవాలయంలో అయ్యప్పస్వా ములకు నిత్యాన్నదానం ప్రారంభించారు. శనివారం దేవాలయంలో జరిగిన కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, కమిటీ సభ్యులు కొత్వాల శ్రీనివాసరావు ప్రారంభించారు. అన్నదాన కార్యక్రమం 2025 సంవత్సరము జనవరి 1 వ తేదీ వరకు జరుపుతారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వెంపలి సత్యనారాయణ, బందెల శ్రీనివాస్, మిరియాల కమలాకర్, కనగాల రాంబాబు, మేడిద సంతోష్ గౌడ్, కాల్వ భాస్కర్ రావు, బండి లక్ష్మణ్, శంకర్ మని, బివిఆర్ , వేమారెడ్డి, బి ఎన్ చారి, ఎన్ పి చారి, తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచ ప్రభుత్వాసుపత్రిలో విజయవంతంగా చేలమండ ఆపరేషన్



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–**

పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో అధునాతన పరికరాలతో ఆర్థోపెడిక్ డాక్టర్ శైలేష్ సిబ్బంది ఆధ్వర్యంలో కాలు చీలమండ ఏరియా ఇంప్లాంట్స్(రాడ్స్) ఇంప్లాంట్ రిమూవల్ని సిహెచ్ సి ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం విజయవంతంగా ఆపరేట్ చేసారు. సి అవసరం లేని ఇంప్లాంట్ రిమూవల్ కేసులు ఇక నుండి ఆసుపత్రిలో ఆపరేషన్ చేస్తామని ఆర్థోపెడిక్ డాక్టర్ సైలేష్ తెలిపారు. పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న కొత్త పరికరాలు, సాధనాలతో ఏం .సౌందర్య అనే మహిళకు కుడికాలు ప్లాంట్స్ ( రాడ్స్) రిమూవ్ చేశామని మరిన్ని సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని, ఈ సదుపాయాలని అందుబాటులోకి తీసుకువచ్చిన జిల్లా కలెక్టర్ ,డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవిబాబు మెడికల్ సూపర్డెంట్ రాంప్రసాద్, ఆర్ ఎం ఓ దొర లకు ఆర్థోపెడిక్ డాక్టర్ శైలేష్ కుమార్ ,పేషెంట్ తాలూకా బంధువులు ఈ పరికరాలని అందుబాటులోకి తెచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.